ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

బుధ వారం, ఫిబ్రవరి 22, 2012

పదహారవ సమావేశము, సంపుటము I I, న ంబరు. 6

ఖరనామ సం. మాఘ శు. 1

**WEDNESDAY, THE 22ND FEBRUARY, 2012**

**SIXTEENTH SESSION, VOLUME I, NO.6**

**3 PALGUN, 1933 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ బి. చెంగల్‌రాయుడు<br>శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ జి. వెంకటక్రిష్ణ<br>శ్రీ బాలకృష్ణమాచార్యులు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర్ రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్.ఎ. షఫీ<br>శ్రీ ఎమ్. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |

శ్రీ సూరజ్ బహదూర్
శ్రీ కె. రాజ్‌కుమార్
శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి
శ్రీ ఎస్. రామనరసింహం

| | | |
|---|---|---|
| **మార్షల్** | ః | శ్రీ సి.హెచ్.వి. శెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పి. శివదీక్ష |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## బుధ వారం, ఫిబ్రవరి 22, 2012

## విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః

   విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.

3. పిటీషన్స్ .

4. గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం.

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**

**2012, ఫిబ్రవరి 22వ తేది, బుధ వారం**

**పదహారవ సమావేశపు ఏడవ రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

– – –

(THE HOUSE ASSEMBLED AT 10.04 A.M., HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: The first adjournment motion notice given by Sri Dadi Veerabhadra Rao Garu and others regarding the need to discuss about the tabling of ACB Report on Liquor scam and demand for resignation of Minister for Excise and other Ministers involved has been disallowed.

The second adjournment motion notice given by Sri P.J. Chandrasekhar Rao Garu regarding withdrawal of cases booked against A.I.S.F. students and agitators during Telangana agitation has been disallowed.

The third adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding need to discuss about the high handedness of police on employees of the 104 services and to solve their problems has been disallowed.

The fourth adjournment motion notice given by Sri Naradasu Laxman Rao Garu regarding need to discuss about the withdrawal of cases booked against students, employees and agitators of Telangana area has been disallowed.

The fifth adjournment motion notice given by Sri M.V.S. Sarma Garu & others regarding need to discuss about the selection of Information Commissioners and the consequent developments thereon has been disallowed.

The sixth and last adjournment motion notice given by Sri Syed Altaf Hyder Razvi Garu and others regarding need to discuss about the injustice meted out to the thousands of Urdu speaking minority candidates in recruitment test for VRO/ VRA posts in the State has also been disallowed.

---interruption---

(టీఆర్ఎస్ సభ్యులు శ్రీ నారదాసు లక్ష్మణరావు "తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి" అనే ప్లకార్డ్‌ను ప్రదర్శించసాగారు.)

(ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ దాడి వీరభద్రరావు, చేరుపల్లి సీతారాములు, జల్లి విల్సన్, ఎం.వి.ఎస్. శర్మ, పి.జె. చంద్రశేఖర రావు, శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు, శ్రీ సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ తమ, తమ స్థానాలలో నిలబడి తామిచ్చిన వాయిదా తీర్మానాలపై మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరసాగారు.)

MR. CHAIRMAN: (addressing the Members of Opposition parties) See, only after considering the rule position, your contentions have been disallowed. వీరభద్రరావు గారూ, ఏసీబీ రిపోర్ట్ గురించి ఐదు సార్లు ఎడ్జర్న్‌మెంటు మోషన్ ఇచ్చారు. మరల రిపీట్ చేస్తున్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు ( స్థానిక సంస్థలు ) ః అధ్యక్షా, ఛైర్మన్ గారు మా రెస్క్యూలోకి రాకపోతే ఎలా? ఈ అంశంపై ఎన్నిసార్లు వాయిదా తీర్మానం ఇచ్చినా ఫలితం లేనటువంటి వ్యవహారం అయిపోయింది. చాలాసార్లు ఇచ్చినప్పటికి కూడా ఈ ప్రభుత్వం దిగి రావడం లేదు.

మిస్టర్ ఛైర్మన్ ః వీరభద్రరావు గారూ, బీఏసీలో అంగీకరించిన ఏజెండా ప్రకారం సభ నడిచినా ఈపాటికి గవర్నర్ ప్రసంగం మీద రిప్లయ్ అయిపోయేది. ఏసీబీ రిపోర్ట్ కూడా మరు నిమిషంలోనే సభలోకి వచ్చేది. అటు అది చేయలేకపోయాం. ఇటు బిజినెస్‌ను చేపట్టలేకపోయాం.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, ఏసీబీ రిపోర్ట్‌ను సభలో పెట్టడానికి హామీ ఇవ్వమని అడిగాం. ఏసీబీ రిపోర్ట్‌ను సభలో చర్చకైనా పెట్టండని అడిగినా సభలో పెడతామని ప్రభుత్వం ఏమీ హామీ ఇవ్వలేదు. రేపు కూడా ఏసీబీ రిపోర్ట్‌ను చర్చకు పెడతారో, లేదో మాకు సందేహంగా ఉంది. కనీసం, తమరి ఉత్తర్వుల ప్రకారం ఏసీబీ రిపోర్ట్‌ను సభలో చర్చకు పెడితే బాగుంటుంది. ఇప్పుడు ఏమవుతుందంటే.. సమాచార హక్కు చట్టం క్రింద అడిగిన వారికి మాత్రమే ఏసీబీ రిపోర్ట్‌కు సంబంధించి కొంత సమాచారం ఇవ్వడమనేది జరుగుతోంది. ఆ మాత్రం కూడా శాసన సభ్యులకు విలువ లేదా? ఆ మాత్రం ప్రివిలేజ్ లేని పరిస్థితిలో మనం ఉన్నామా? శాసన సభ్యులు అడిగినప్పుడు, సభ జరిగేటప్పుడు రిపోర్ట్‌ను ముందు సభకు ఇవ్వాలి. అలా చేయకుండా, సమాచార హక్కు చట్టం క్రింద అడిగిన వారికి మాత్రమే సమ్మరీ ఇచ్చే పరిస్థితి ఉంది. పేపర్లో చూచుకోవడమనేది సభకు అవమానకరమైన విషయం. ఏదైనా సరే, మంత్రి గారు కూడా నిన్న మాట్లాడుతూ, ఇతర మంత్రులు కూడా దీనిలో ఇన్‌వాల్వ్ అయి ఉన్నారనే అనుమానం ఉందని తన అభిప్రాయాన్ని వెలిబుచ్చడం జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో.. స్కాంలో ఎవరున్నారు, ఎవరు పోతారనేది చెప్పకపోతే ఎలా సార్? ఏసీబీ రిపోర్ట్‌ను సభముందు ఉంచాలి కదా! ఛైర్మన్ గారి ముందు ఉంచమన్నాం లేదా సభలో పెట్టమన్నాం. ఎక్కడా ఈ రిపోర్టును సబ్మిట్ చేయని పరిస్థితి కనిపిస్తోంది. వాస్తవాలను బయటపెట్టాలని ఎక్సైజ్ మంత్రిగారు ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్లి డిమాండ్ చేశారే తప్ప, మంత్రిగారు ఇన్ని ఆరోపణలు నాపైన ఉన్నాయి కాబట్టి , ఇవన్నీ తేలేవరకు రాజీనామా చేస్తున్నానంటే చాలా హుందాగా ఉండేది. ఈ సమస్యకు పరిష్కారం ఉండేది. ఆ విధంగా చేసుంటే ఈ ప్రభుత్వానికి గౌరవం దక్కేది. ఏదేమైనా, మేము ఎంత పోరాటం చేసినా ప్రయోజనం లేకపోయింది. ప్రజాసమస్యలు చాలా ఉన్నాయి. వీటిపైన చర్చించే అవకాశం పోయే పరిస్థితి వస్తోంది కాబట్టి మేమే క్రిందకి దిగి వస్తున్నాము. ఈ ప్రభుత్వానికి ఎంత చెప్పినా, వీళ్లకి ***సిగ్గు, లజ్జ*** ఏమీ లేవు సార్. ఎన్నిసార్లు మాట్లాడినా ప్రయోజనం లేని పరిస్థితి వస్తోంది. రెండు సభలను ఐదు రోజులపాటు స్తంభింపచేసినప్పటికీ కూడా

వాళ్లు పదవుల కోసం వేలాడుతూ కూర్చునే పరిస్థితి ఉంది తప్ప, మరొక రకమైన పరిష్కారం చూపించే పరిస్థితి లేదు కాబట్టి ప్రభుత్వ వైఖరికి మా నిరసనను తెలియబరుస్తున్నాం. గవర్నర్ ప్రసంగంపై మాట్లాడడం అయిన తరవాత, దీనిపై చర్చ చేపడతారు కాబట్టి ఏసీబీ రిపోర్ట్‌ను సభలో ప్రవేశపెట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ రెడ్డివారి రెడ్డప్పరెడ్డి ( నామినేటెడ్ ) ః సార్, చర్చ పెడతామన్నా అయిదారు రోజులు సభను స్తంభింపచేసి చర్చకు ఒప్పుకోకుండా * సిగ్గు, లజ్జ * లేకుండా వాళ్లే మాట్లాడుతున్నారు.

*శ్రీ దాడి వీరభద్రరావు ః (అధికార పక్షాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ) వారికే సిగ్గు లేదు.

(అంతరాయం)

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు ( స్థానిక సంస్థలు ) ః అధ్యక్షా, ఇదేమైనా బజారా? ఎల్‌ఓపీ గారు మాట్లాడినప్పుడు మంత్రి గారు సమాధానం ఇవ్వాలి కాని వేరే సభ్యులు మాట్లాడమేమిటి? నిరసన తెలియజేస్తున్నాం.

అ(నిరసనగా తెలుగుదేశం సభ్యులు సర్వశ్రీ పోట్ల నాగేశ్వర్ రావు, బాలసాని లక్ష్మీనారాయణ, శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ తదతరులు వెల్ వద్దకు వచ్చారు)

(తీవ్ర అంతరాయం)

(" ఏసీబీ రిపోర్ట్‌ను వెంటనే సభలో పెట్టాలి" "ఎక్సైజ్ మంత్రి గారు తక్షణమే రాజీనామా చేయాలని" నినాదాలు చేస్తూ తెలుగుదేశం సభ్యులు సర్వశ్రీ దాడి వీరభద్రరావు, పోట్ల నాగేశ్వర్ రావు, బాలసాని లక్ష్మీనారాయణ, శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్, మెట్టు గోవింద రెడ్డి, బొడ్డు భాస్కర రామారావు, పట్నం నరేందర్ రెడ్డి, శ్రీమతి నన్నపనేని రాజకుమారి తదితరులు వెల్‌లో కూర్చున్నారు.)

మిస్టర్ ఛైర్మన్ ః వన్ మినిట్.. ఈ సిగ్గు, లజ్జ అనే పదాలు అభ్యంతకరమైనవి కాబట్టి ఎవరూ వాడకూడదు. వాడకూడని పదాలు ఎవరు వాడినా రికార్డులోకి పోకూడదు. It is being expunged from records……It should not go into records. It will be expunged from the records from both sides.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, మేమేమి తప్పు చేయలేదు. మేమేమి లంచాలు తీసుకోలేదు. మేమేమి మామూళ్లు తీసుకోలేదు. *“ సిగ్గు, లజ్జ“ అనేది వారికే.. వారికే..

(అంతరాయం)

(“ ఏసీబీ రిపోర్ట్‌ను సభలో వెంటనే పెట్టాలని “,” ఎక్సైజ్ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని“ తెలుగుదేశం సభ్యులు వెల్‌లో కూర్చొని నినాదాలు కొనసాగించసాగారు.)

MR. CHAIRMAN: The House is adjourned for 20 Minutes.

(The House then adjourned at 10.11 a.m. for 20 Minutes)

ఉ. 10.50

(THE HOUSE REASSEMBLED AT 10.51 a.m.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

MR. CHAIRMAN : Now, I will take up the Question Hour.

శ్రీ చేరుపల్లి సీతారాములు ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, వాయిదా తీర్మానానికి సంబంధించి మాకు మాట్లాడడానికి రెండు నిముషాలు అవకాశం ఇవ్వండి...

మిస్టర్ ఛైర్మన్ ః వాయిదా తీర్మానం ఇప్పుడెందుకు? అడ్జర్నమెంట్ మోషన్‌కు సమయం అయిపోయింది. Now, let us go to the Question Hour.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః రెండు నిముషాలు అవకాశం ఇవ్వండి...

మిస్టర్ ఛైర్మన్ ః అందులో ఏమి ఉందని, క్వశ్చన్ అవర్ అయిన తరువాత స్పెషల్ మెన్షన్‌గా చెబుదురుగాని. I will close by 11.00 'O' clock. I have already disallowed all the Adjournment Motions.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః సార్, 104 సర్వీసుల ఉద్యోగుల సమస్యలకు సంబంధించి... వారు దాదాపు 105 రోజుల నుండి అనేక రకాల పోరాటాలు చేస్తున్నారు. కానీ, ఇంతవరకూ సమస్య పరిష్కారం కాలేదు.

మిస్టర్ ఛైర్మన్ ః మీరు ఇప్పుడు మాట్లాడితే, మళ్ళీ సమస్య మొదటికి వస్తుంది. మళ్ళీ రిపోర్టు, మొదలైనవి కావాలంటారు..

శ్రీ చేరుపల్లి సీతారాములు ః ఏం లేదు సార్, వారికి ఉద్యోగ భద్రత కల్పించవలసింది పోయి, ఉన్న ఉద్యోగాలను పీకేసే పరిస్థితి వస్తోంది...

మిస్టర్ ఛైర్మన్ ః నాకు అర్థం కాదు, రిపోర్టు అది పెట్టమంటారు, అది వచ్చే వరకు ఆగరు. అది ఎలా ఉందంటే, ఇప్పుడే మా రాజకుమారి ఒక పాట చెప్పారు... అది ఏమిటంటే, మంచి రోజులు వస్తాయి, మాఘమాసం వరకు ఆగమన్నారు, ఆగేదెట్లాగు అని.

(సభలో సభ్యుల నవ్వులు )

శ్రీ పట్నం నరేందర్ రెడ్డి ః అధ్యక్షా, మాఘమాసం అయిపోయి, ఫాల్గుణ మాసం వచ్చింది...

మిస్టర్ ఛైర్మన్ ః దీనికి వీరభద్ర రావు గారు చెప్పాలి, మా అక్కయ్య గారు చెప్పాలి...ఇప్పుడు ఛాంబర్‌లో అన్నారు... ఆగమంటారు, ఆగమంటారు, ఎట్లా ఆగమంటారు అంటే, మాఘమాసం, మంచి రోజులు ఆగమన్నారు...

శ్రీ బి. మోహన్ రెడ్డి ( మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ) ః అధ్యక్షా, మండలి ప్రొసీడింగ్స్ మాత్రం పత్రికలలో రావు గానీ, మీరన్న మాఘమాసం మాత్రం పత్రికలలో వస్తుంది.

మిస్టర్ ఛైర్మన్ ః మీరు అలా ఎందుకంటారు, నిన్న మాతృభాషను గురించి వ్రాశారు కదా... వాళ్లు అన్నీ వ్రాస్తారు. ఏదైనా ఒక శుభముహుర్తం ఉంటుంది, దానికోసం మాఘమాసమని చెపుతారు. అంతే కానీ...వీరభద్ర రావు గారు ఆగేదెట్లాగా...

(సభలో సభ్యుల నవ్వులు)

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, 104 సరీ వ్రీసులలో పనిచేస్తున్న ఉద్యోగులు 3,253 మంది ఉన్నారు. వారు 105 రోజుల నుండి వివిధ రకాలైన ఉద్యమాలను కొనసాగిస్తున్నారు. వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలనీ, జీ.వో. నెం.3ను ఇంప్లిమెంట్ చేయాలని, ఉన్న ఉద్యోగులను యధావిధిగా ఉంచాలని వారు కోరుతున్నారు. వారందరూ 105 రోజుల నుండీ పోరాటాలు చేసినప్పటికీ, ఏ విధమైన అవకాశాలు ప్రభుత్వం ఇవ్వకుండా, ఉన్న ఉద్యోగులలో 1250 మంది ఉద్యోగస్తులను తీసివేయడానికి

ప్రయత్నిస్తున్నారు. 104 సర్వీసులకు సంబంధించి సుమారు 475 వాహనాలు ఉంటే, అందులో 150 వాహనాలు పని చేయడం లేదు. మిగిలిన వాహనాలలో డీజిల్ ఉంటే, డ్రైవర్లు ఉండరు, డ్రైవర్లు ఉంటే ఆ వాహనాలలో డీజిల్ ఉండదు. ఈ 104 వాహనాలు పనిచేయకపోవడం వలన ప్రజలకు తీవ్రమైన నష్టం జరుగుతున్నది. ఇప్పటికైనా ప్రభుత్వం వారందరికీ ఉద్యోగభద్రత కల్పించాలని, జీ.వో. నెం.3ను ఇంప్లిమెంట్ చేయాలనీ, చెడిపోయిన వాహనాలను రిపేరు చేయించాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా నిన్న ఛలో అసెంబ్లీ కార్యక్రమం పెడితే, పోలీసులు లాఠీ ఛార్జి చేశారు...

MR. CHAIRMAN : Nothing will go on record.

శ్రీ చేరుపల్లి సీతారాముల ః అరెస్ట్ చేశారు, చాలా ఇబ్బంది పెట్టారు. ప్రభుత్వం ఈ కేసులన్నీ ఎత్తివేయవలసిన అవసరం ఉంది సార్. ఏదైనా 104 సర్వీసుల ఉద్యోగస్తులకు ఉద్యోగ భద్రత కల్పించాలి...

మిస్టర్ ఛైర్మన్ ః నీకు మైకు ఇవ్వలేదు, అయినా అట్లా మాట్లాడుతున్నారు...

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా,

మిస్టర్ ఛైర్మన్ ః క్వశ్చన్ అవర్ అయ్యాక చెప్పచ్చు కదా...

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః ఇది కూడా మెన్షనేనండి...

MR. CHAIRMAN : Mr. M.V.S. Sarma you have given Adjournment Motion and you can come under Rule 70 (Call Attention) then I will definitely allow.

Sri M.V.S. Sarma : Okay Sir, I will come under Rule 70.

మిస్టర్ ఛైర్మన్ ః అది కాదు, సభ నుంచి సమాధానం రావాలి కదా, మీరు రూల్ 70 క్రింద వేస్తే, కాల్ అటెన్షన్ క్రిందకు వస్తే బాగుంటుంది, లేకపోతే మీరు ఏది చెప్పాలనుకుంటారో చెప్పండి...

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ( శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ) ః లేదు సార్, మీరు చెప్పిందే మేము ఫాలో అవుతాము. Okay, we will come under Rule 70.

MR. CHAIRMAN : Don't waste the precious time of the House.

Sri M.V.S. Sarma : Okay Sir.

శ్రీ నారదాసు లక్ష్మణ రావు ః అధ్యక్షా, తెలంగాణా విద్యార్థుల మీద పెట్టిన కేసులను ఎత్తివేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ, ఇంతవరకూ కేసులను కొట్టివేయలేదు.

("తెలంగాణా విద్యార్థి ఉద్యమకారుల మీద పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి" అనే ప్లకార్డును ప్రదర్శించసాగారు.)

MR. CHAIRMAN : Now, I am going to Question Hour. Mr. Janardhan Reddy, put your question.

శ్రీ నారదాసు లక్ష్మణ రావు ( మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ) ః అధ్యక్షా, మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి...

మిస్టర్ ఛైర్మన్ ః ఇలా అయితే, సభ నడపడం చాలా కష్టం.

MR. SYED ALTAF HYDER RAZVI : (without mike) Chairman Sir, this is a very important issue.

MR. CHAIRMAN : Mr. Razvi please take your seat. I am posting the matter. What is the use of mentioning? Definitely, I will post the matter in the Call Attention.

MR. SYED ALTAF HYDER RAZVI ( అసెంబ్లీ ) (Assembly) : Chairman Sir, the VRO and VAO recruitment examinations are going on. All the Minority people are definitely going to loose the Jobs, since the recruitment examination questionnaire has been given only in Telugu vernacular, but not either in English or Urdu vernaculars. Therefore, the Minority people will be the only sufferers and the won't select in the VRO and VAO examination. In this examination Mandal has taken as a Unit and there are many Mandals Apart from that, there is a reservation for S.Cs and B.C-E and the Minority people are going to loose that reservation, since the examination questionnaire has been given only in Telugu vernacular. At least the examination questionnaire should be given either in English or Urdu vernacular.

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): چیرمین صاحب! اگر آپ نے VRO اور VRA کے امتحانات میں اردو کو شامل نہ کیا تھا، تو کم از کم انگریزی زبان میں تو پرچہ سوالات دئے جانے چاہئے تھے۔ وہاں انگریزی میں بھی پرچہ سوالات نہیں دئے گئے، بلکہ صرف تلگو زبان ہی میں پرچے دئے گئے۔ صاحب! ہزاروں امیدوار بغیر امتحان لکھے امتحان ہال سے باہر آگئے۔

I will walk out on this issue Sir.

(At that juncture, Sri Syed Altaf Hyder Razvi and Sri Syed Aminul Hasan Jafri walked out from the House)

శ్రీ నారదాసు లక్ష్మణ రావు : అధ్యక్షా, విద్యార్థుల మీద కేసులు పెండింగులో ఉండడంతో, వారు పోటీ పరీక్షలకు హాజరుకాలేకపోతున్నారు. కావున వారి మీద కేసులు ఎత్తివేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇప్పటికే ఉద్యోగాలు లేకుండా పోతుంటే, ఇప్పుడు ఉన్న ఉద్యోగాలకు సంబంధించి పోటీ పరీక్షలకు వెళ్ళకుండా ఉంటే ఎలా సార్?

MR. CHAIRMAN : I am not allowing you Mr. Laxman Rao. Moreover, your name is not in the list.

శ్రీ నారదాసు లక్ష్మణ రావు : కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు దీక్ష చేసినప్పుడు ప్రభుత్వం హామీ ఇచ్చింది...

MR. CHAIRMAN : Nothing, will go on records. రోజూ చెపుతూనే ఉంటారు...

శ్రీ నారదాసు లక్ష్మణ రావు : అధ్యక్షా, ఇది ప్రభుత్వ పాలనా, లేక కిరాయి గూండా పాలనా... మీరన్నా ప్రభుత్వానికి తెలియజేసి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడలనీ, వారి జీవితాలతో చెలగాటాలు ఆడకుండా ఉండడానికి, ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు విద్యార్థుల మీద పెట్టిన కేసులను ఎత్తివేయాలని చెప్పి మీ ద్వారా ప్రభుత్వానికి మేము డిమాండ్ చేస్తున్నాము. మా వాయిదా తీర్మానాన్ని మీరు ఆమోదించకుండా తిరస్కరించినందుకు మేము ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాము.

(టిఆర్ఎస్. సభ్యులు శ్రీ నారదాసు లక్ష్మణ రావు “జై తెలంగాణా “ అంటూ నినాదాలు చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు.)

*ఉ.11.00*

MR CHAIRMAN: Now, Question Hour. Question No. 6301 (41).

## కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసుల క్రమబద్ధీకరణ

ప్రశ్న నెం.6301(41)

శ్రీ కాటేపల్లి జనార్ధన రెడ్డి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) సాంఘిక సంక్షేమ పాఠశాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, తాత్కాలిక ఉపాధ్యాయులు, IVవ తరగతి ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించడానికి ఏదైనా ప్రతిపాదన ఉన్నదా :

బి) ఆ పాఠశాలల్లోని ఖాళీ పదవులను భర్తీ చేయడానికి, మౌలిక సదుపాయాలను సమకూర్చడానికి ఏదైన ప్రతిపాదన ఉన్నదా ;

సి) పాఠ శాల విద్యా శాఖలో పనిచేస్తున్నవారితో సమానంగా పదోన్నతులు, నోషనల్ ఇంక్రిమెంట్లను ఇచ్చే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

డి) అయితే, ఎప్పటిలోగా ఆ ప్రతిపాదనలు అమలు చేస్తారు ?

ఇ) జి.ఓ.ఎం.ఎస్.నెం.610ని అమలు చేయడానికి తీసుకున్న చర్య ఏమిటి ?

**గౌరవనీయ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి**

**(శ్రీ పితాని సత్యనారాయణ)**

ఎ. లేదండీ.

బి. అవునండీ.

సి. గుణగణాల పరిశీలన తనిఖీ నివేదిక అందిన మీదట, రెగ్యులర్ ఉపాధ్యాయుల ప్రొబేషన్‌ను ప్రకటించిన తర్వాత సంబంధిత సబ్జెక్ట్, జోన్, కేటగిరి (పురుష/స్త్రీ) లో రెగ్యులరు ఖాళీల లభ్యత ప్రకారం అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులను చేపట్టడమవుతుంది.

పాఠశాల విద్యా శాఖతో సమానంగా నోషనల్ ఇంక్రిమెంట్ల విడుదలకు సంబంధించి, 2007 సమయంలో వారి రెగ్యులరైజేషన్ జరిగే వరకు వారి పదవులు కాంట్రాక్ట్ ఆధారితమైనందున, ఎపిఎస్‌డబ్ల్యుఆర్ఇఐఎస్ లో రెగ్యులరుగా నియామకులైన కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లను ఇవ్వడానికి వీలు కాలేదు.

డి. అన్ని సబ్జెక్ట్‌లలో సీనియారిటీ జాబితాను ప్రచురించిన తర్వాత, అర్హులైన ఉపాధ్యాయుల పదోన్నతులను చేపట్టడమవుతుంది, నోషనల్ ఇంక్రిమెంట్ల ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. సంబంధిత క్యాడర్ల నియామకపు యూనిట్ ప్రకారం వివిధ జిల్లాలలో ఎపిఎస్‌డబ్ల్యుఆర్ఇఐ సొసైటీ పదవుల రిక్రూట్‌మెంట్ కోసం 30-3-1988 తేదీన జరిగిన పాలక మండలి సమావేశంలో సొసైటీ ఆరు సూత్రాల పథకాన్ని అనుసరించింది.

మిస్టర్ ఛైర్మన్: జనార్ధన రెడ్డి గారు.

శ్రీ కాటేపల్లి జనార్ధన రెడ్డి ( మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ) : అధ్యక్షా! సొసైటీ స్టాండింగ్ ఆర్డర్లు 40/96 ప్రకారం ఐదు సంవత్సరాలు కాంట్రాక్టు బేసిస్‌లో పనిచేసిన వారిని రెగ్యులరైజ్ చేయాలనే రూలు ఉన్నదా, లేదా? ఆ రూలు ప్రకారం గతంలో 1996, 2003 సంవత్సరాల మధ్యన పనిచేసిన దాదాపు 1200 మందిని రెగ్యులరైజ్ చేశారు. ఇప్పుడు పనిచేసే వారిని రెగ్యులరైజ్ చేయడానికి ఇబ్బంది ఏమిటి? రెండవది జి.ఓ నెం.2 ప్రకారం 1.1.2011 నుంచి వారి యొక్క శాలరీలు ఎన్‌హాన్స్‌మెంటు చేయమని ఉన్నది. కానీ సొసైటీ వారు 1.1.2012 కు ఎన్‌హాన్స్ చేసినారు. ఈ జాప్యానికి కారణం ఏమిటి. అదేవిధంగా ఎవరైతే అవుట్ సోర్సింగ్ ద్వారా అపాయింట్ అయ్యారో వారికి 1.1.2011 నుంచి ఎన్‌హాన్స్ చేసినారు. సొసైటీ ద్వారా అపాయింట్ అయిన వారికి 1.1.2012 నుంచి ఎన్‌హాన్స్ చేశారు. ఈ వ్యత్యాసానికి కారణం ఏమిటి. 1987 నుంచి అడ్‌హాక్ బేసిస్‌లో అపాయింట్ అయిన వాళ్ళకు 1993,1999,2003 సంవత్సరాల పి.ఆర్.సిలు వర్తింప చేశారు కానీ 2008 సంవత్సరం పి.ఆర్.సి వర్తింప చేయకపోవడానికి కారణం ఏమిటో తెలియచేయాలని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ ( ఆచంట ) : అధ్యక్షా! 1996 సంవత్సరం నుంచి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఉపాధ్యాయుల నియామకం జరిగింది. అప్పటి నుంచి 2002,2003 సంవత్సరాల వరకు జరిగిన నియామకాలను ఆనాడు సుప్రీంకోర్టు 1243 మందిని రెగ్యులరైజ్ చేయమని ఆదేశించినపుడు 2007వ సంవత్సరంలో వారందరినీ రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం ఆమోదించింది. అందులో దాదాపు 1201 మందిని రెగ్యులరైజ్ చేయడం జరిగింది. మిగతా 42 మందిలో కొంతమందికి అనర్హత ఉండడంవల్ల, కొంతమంది వేరే ఉద్యోగాల లో వెళ్ళడం వల్ల వారికి నియామకం జరగలేదు. 1.1.2012 సొసైటీ కొత్త నియమావళి ప్రకారం టీచర్స్ విత్ పిజి క్వాలిఫికేషన్‌కు రూ.16,150/- లు, నాన్ పిజీ క్వాలిఫికేషన్ ఉన్నవారికి రూ.14,860/- లు, అలాగే ఫిజికల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి రూ.10,900/-లు ఇవ్వడం జరిగింది.

శ్రీ కాటేపల్లి జనార్ధన రెడ్డి: అధ్యక్షా! సుప్రీంకోర్టు జడ్జిమెంటు ప్రకారం వారిని రెగ్యులరైజ్ చేయడం జరిగిందని ఏదైతే అన్నారో అది వీళ్ళకు కూడా వర్తింప చేయాలా, వద్దా? అవుట్ సోర్సింగు ద్వారా అపాయింట్ అయిన వారికి 2011 నుంచి ఎన్‌హాన్స్ చేశారు, సొసైటీ నుంచి అపాయింట్ అయిన వారికి 2012 నుంచి ఎన్‌హాన్స్ చేశారు. దీనికి వ్యత్యాసం ఏమిటి. 1987 లో అపాయింట్ అయిన లెక్చరర్లకు గతంలో అన్ని పి.ఆర్.సి లు వర్తింప చేసిన తరువాత 2008 పి.ఆర్.సి వర్తింప చేయకపోవడానికి కారణం ఏమిటి.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా! సుమారు 521 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాంట్రాక్టు టీచర్లను రెగ్యులరైజ్ చేయడానికి ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన ఫైనాన్స్ మినిస్టరు, టీచర్ ఎంఎల్‌సిలను కూర్చోపెట్టుకొని ఒక అగ్రిమెంటుకు వస్తే ఇంతవరకు రెగ్యులరైజ్ కాలేదు. అసలు రెగ్యులరైజ్ చేస్తారా, చేయరా? ముఖ్యమంత్రిగారి దగ్గర, సమ్మె విషయంలో జరిగిన మినట్స్ ప్రకారం రెగ్యులర్ చేయకపోవడానికి కారణం ఏమిటో మంత్రిగారిని జవాబు ఇవ్వవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ : అధ్యక్షా! సొసైటీ రూల్స్ ప్రకారం మొత్తం 288 రెసిడెన్షియల్ స్కూళ్ళు ఉన్నాయి. దీనిలో 199 మాత్రం రెసిడెన్షియల్ స్కూళ్ళుగా రెగ్యులర్ అయ్యాయి. మిగతా 88 స్కూళ్ళను ప్రాజెక్టు కు సంబంధించిన స్కూళ్ళుగా, రెండు మాత్రం అడ్‌హాక్ గా ఇవ్వడం జరిగింది. ఈ 288 స్కూళ్ళలో కాంట్రాక్ట్ టీచింగ్ సిస్టంని అవలంబించుకుంటూ వచ్చాము. కాంట్రాక్ట్ టీచర్లను ఒకసారి రెగ్యులరైజ్ చేయడం జరిగింది. రెండవసారి కూడా రెగ్యులరైజ్ చేయడానికి మాకేమీ అభ్యంతరం లేదు. దానికి సంబంధించి ప్రభుత్వానికి నివేదిక పంపించాము. అదేవిధంగా వేకెన్సీలను ఫిలప్ చేసే బాధ్యత కూడా ఈ సొసైటీ మీద ఉంది. ఫైనాన్స్ డిపార్టుమెంటు నుంచి అప్రూవ్ వచ్చిన వెంటనే రెగ్యులరైజ్ చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. అలాగే 88 ప్రాజెక్టు స్కూళ్ళు రెగ్యులర్ చేయడానికి వీలు కాని పరిస్థితిలో

ఉంది.  దానిని కూడా రెగ్యులర్ స్కూళ్ళుగా కన్వర్ట్ చేయడానికి ప్రభుత్వానికి నివేదిక పంపించాము.  ఆ నివేదిక వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారు అంగీకరించి, ఫైనాన్స్ డిపార్టుమెంటు వారు బడ్జెట్ ఇస్తే, రెగ్యులరైజ్ చేయడానికి మాకెటువంటి అభ్యంతరము లేదు.

MR CHAIRMAN:  Now, Question No. 5960 (42).

## బి.సిలకు స్టడీ సెంటర్లు

ప్రశ్న నెం.5960 (42)

శ్రీ కె.ఆర్.ఆమోస్, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ)  సరైన కోచింగు లేక పోవడం వలన బి.సి విద్యార్థులు రాష్ట్ర స్థాయి, అఖిల భారత స్థాయి పరీక్షలన్నింటిలో పోటీ పడలేకపోతున్న విషయం వాస్తవమేనా;

బి)  రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో బి.సిల కోసం అధ్యయన కేంద్రాలను ప్రారంభించే ప్రతిపాదన ఏదైనా వుందా;

సి)  అయితే, వీటిని ఎప్పటిలోగా ప్రారంభించడమవుతుంది ?

**గౌరవనీయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి**
**(శ్రీ బి. సారయ్య)**

ఎ)  లేదండీ.

బి)  అవునండీ.

సి)  2012 ఏప్రిల్ నుండి.

శ్రీ కె.ఆర్.ఆమోస్ ( అసెంబ్లీ ) : అధ్యక్షా! రెండవ ప్రశ్నకు సమాధానం అవునండీ అన్నారు. ఇప్పటికే 15 సెంటర్లు ఓపెన్ చేసినట్టు డాటా వుంది. బి.సి స్టడీ సెంటర్లను తక్కిన జిల్లాల్లో కూడా కంప్లీట్ చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందా. రెండవది స్టేట్ లెవల్ ఎగ్జామినేషన్‌కు ట్రైన్ చేయడానికి వారికి కావలసిన కోచింగు ఇస్తున్నామన్నారు. ఆలిండియా సర్వీసెస్ కూడా ఈ సెంటర్లలో కోచింగు ఇవ్వడానికి ఫెసిలిటీ క్రియేట్ చేస్తే బాగుంటుంది. అలా చేయడం వల్ల ఎక్కువ మంది బాక్‌వార్డ్ క్లాసెస్ ఆలిండియా సర్వీసెస్ కంప్లీట్ చేయడానికి అవకాశం ఉంటుంది. మూడవది ఈ సెంటర్లే కాకుండా అడిషనల్ సెంటర్లు అదర్ ఆర్గనైజేషన్ల కో-అపరేషన్ తీసుకొని ప్రభుత్వం గ్రాంటు ఇచ్చి అయినా లేకపోతే వారి ఓన్ ఎక్స్‌పెండిచర్ తోనైనా చేస్తామని అంటున్నారు. ఆల్‌రెడీ హైదరాబాద్‌లో ఎగ్జిబిషన్ సొసైటీ వాళ్ళు ఇటువంటి సెంటర్లు ఓపెన్ చేయడానికి నో ప్రాఫిట్ – నో లాస్ బేసిస్ మీద కోచింగ్ ఇస్తామన్నారు. అటువంటి సెంటర్లు అన్ని జిల్లాలలో ఎంత వీలుంటే అంత చేస్తే ఎక్కువమంది బి.సిలకు కోచింగు ఇచ్చే వీలుంటుంది. ఇప్పటికే సెంటర్లు పెట్టామన్నారు. ఎంత మందికి ఇప్పటివరకు కోచింగ్ ఇవ్వడం జరిగింది ?

11.10am

శ్రీ బి. సారయ్య : అధ్యక్షా, ఇప్పటికే రాష్ట్రం పదిహేను జిల్లాలలో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయడం జరిగింది అందులో వరంగల్, అనంతపూర్, గుంటూరు, హైదరాబాద్, మహబూబ్ నగర్, కర్నూలు, విశాఖపట్నం, తూర్పు గోదావరి, విజయనగరం, తిరుపతి, కడప, కరీంనగర్, ఖమ్మం లలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా కొత్తగా ఎనిమిది జిల్లాలలో ఏర్పాటు చేయవలసి ఉంది. గతంలో రూ.5.00 కోట్ల రూపాయలు ఉంటే ఈ సంవత్సరం, ఈ బడ్జెట్‌లో రూ. 23 కోట్ల రూపాయలు సర్దుబాటు చేయడం జరిగింది. అన్ని జిల్టాలలో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేసి అందులో శ్రీకాకుళం, నెల్లూరు, పశ్చిమ గోదావరి, మెదక్, నిజమాబాద్, రంగారెడ్డి జిల్లాలలో కూడా ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు ఉన్నాయని తెలియజేసుకుంటున్నాను.

మిష్టర్ ఛైర్మన్ : ఆల్ ఇండియా సర్వీసెస్ గురించి చెప్పండి.

శ్రీ బి. సారయ్య : అధ్యక్షా, ఆల్ ఇండియా సర్వీసెస్ గురించి పరిశీలనలో ఉంది, తప్పకుండా చేయవలసి ఉంది, చేసినప్పుడు తప్పకుండా మీ ముందు పెడతాము.

శ్రీ పి. నాగేశ్వర రావు ( స్థానిక సంస్థలు ) : అధ్యక్షా, పదిహేను జిల్లాలలో ఉన్నటువంటి స్టడీ సర్కిల్స్‌కి ప్రాజెక్టు డైరెక్టర్లను నియమిస్తున్నారు, వారిని ఏ నిబంధనల ప్రకారం నియమిస్తున్నారు? ప్రతి జిల్లాలలో ఈ స్టడీ సర్కిల్స్ జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో పెట్టారు, జిల్లా మొత్తం మీద వేలాది మంది పిల్లలుంటారు. దీనికి మీరు ఒక్కొక్క జిల్లాకు ఈ స్టడీ సర్కిల్‌లో ఎంతమంది పిల్లలుండాలనేది ఏమైనా టార్గెట్ పెట్టారా? లేదా ఎంతమందిని ఇచ్చినా తీసుకుంటారా? స్టడీ సర్కిల్స్‌లో చదువుకున్న పిల్లల పర్ఫార్మెన్స్ ఎలా ఉంటుంది? అందులో చదువుకున్న పిల్లలు ఎంతమంది సెలెక్ట్ అవుతున్నారు?

శ్రీ బి. సారయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు అన్నట్లుగా దీనికి టార్గెట్ ఏమీ లేదు, ఎంతమంది వచ్చినా చేర్చుకోడానికి స్టడీ సర్కిల్స్‌కి ఇబ్బంది లేదు, వారందరికి మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇప్పటికే 2007-08 సంవత్సరానికి గాను, ట్రైనింగ్ పొందిన వారిలో 2699 మంది ఉంటే వారిలో 1233 మంది సెలెక్ట్ అయ్యారు, 2008-09 సంవత్సరానికి గాను 4,228 మందికి 1849 మంది ఉద్యోగాలు సంపాదించారు, 2009 - 10కి సంబంధించి 4,594 మంది శిక్షణ పొందగా 1882 మంది సెలెక్ట్ అయ్యారు, 2010 - 11 కు సంబంధించి 3,475 మందికి 1,410 మంది ఉద్యోగాలు సంపాదించడం జరిగింది, అలాగే 2011 - 12 సంవత్సరానికి గాను 3484 మంది విద్యార్థులలో 553 మంది విద్యార్థులు సెలెక్ట్ అయి ఉద్యోగాలు పొందడం జరిగింది. ప్రభుత్వానికి బడ్జెట్ గురించి కూడా ఎలాంటి ఇబ్బంది లేదు. బడ్జెట్ కూడా రూ.5 కోట్ల నుండి రూ.23 కోట్ల రూపాయలకి పెంచడం జరిగింది. పెద్దలు ఆమోస్ గారు సూచించిన విధంగా కొన్ని జిల్లాలలో బిల్డింగ్స్ లేని మాట వాస్తవం, మాకు కొన్ని జిల్లాలలో జ్యోతిరావు పూలే భవనాలు కావాలి, అలాగే ఒకటి, రెండెకరాల భూమిని అలాట్ చేయమని చీఫ్ సెక్రటరీ ద్వారా జిల్లా కలెక్టర్‌లకు ఆదేశాలు పంపడం జరిగింది. అదే భూమిలో స్టడీ సర్కిల్స్ భవనాలు పెట్టాలనే ఆలోచనతో కొత్తగా ఈ సంవత్సరంలో బడ్జెట్ పెట్టడం జరిగింది. ఆయా జిల్లాలలో ఏదైనా ప్రైవేటు ఏజెన్సీలు, సంస్థలు గాని ముందుకు వస్తే, దాని గురించి కూడా ప్రభుత్వం ఆలోచిస్తుంది.

MR. CHAIRMAN: Now, Question No. 6303 (43).

## IMPLEMENTATION OF JNNURM PROJECTS

LCQ No. 43 (6303)

Sri Syed Altaf Hyder Razvi,
Sri Syed Aminul Hasan Jafri, MLC.,

Will the Minister for Municipal Administration and Urban Development be pleased to state:

a) Whether it is a fact that crores of rupees worth projects were taken up in Hyderabad, Visakhapatnam, Vijayawada and Tirupathi and 85 other municipal towns under JNNURM (2007-2012)

b) If so, the details and present stage of those projects along with the Budget allocated by the State Government particularly to GHMC, HMWSSB, APSRTC etc; and

c) Whether revised estimates have been sanctioned by the Central Government and the time by which they will be completed ?

HON'BLE MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT (SRI M. MAHEEDHAR REDDY)

a) Yes Sir. 252 projects costing Rs.12230.74 Crores have been sanctioned and taken up under JNNURM.

b) Out of 252 projects, 76 projects are completed, in 72 projects, more than 75% work has been completed and other works are at different stage. For 252 projects State Government share is Rs.2582.82 Crores, out of which Rs.1875.99 Crores has been already released. In respect of GHMC, HMWSSB and APSRTC, out of state share of Rs.685.66 Crores, Rs.431.77 Crores have already been released.

c) Out of 252 projects sanctioned under the JNNURM programme, so far, revised DPRs (revised estimates) for 24 Projects, as per necessity to suit the field conditions have been approved by State level Steering committee (SLSC) and were submitted to GoI. The GoI have given approval for six projects and balance are under various stages of approval.

SRI SYED AMINUL HASAN JAFRI (Local Authorities) : Chairman Sir, Altogether there are 252 projects have been sanctioned under JNNURM. Out of which, 76 projects have been completed so far and 72 projects are in progress. Now, the point is out of 252 projects sanctioned by the Central Government under JNNURM scheme, only 148 schemes have been shown under some sort of progress, either they have been

completed nor the works are in active progress. There is only JNNURM programmes is there and the State Government has not released its shares for this projects. Therefore, Rs.706 crores is outstanding funds yet to be released by the State Government. Due to the non- maintaining of the commitment by the State Government to release the funds for this project the schemes are abnormally delayed. Apart from that, due to delay of the project, the cost of escalation is also going to be increased. There are only revised DPRs (revised estimates) for 24 projects. Under JNNURM scheme the projects should invariably be completed within the stipulated time. However, only one and half month stipulated period is leftover to complete the remaining schemes. The revised DPRs have been sent and the same were approved. I would like to know with the permission of the Chair, that when the leftover projects would be completed and the Hon'ble Minister has to furnish specific time for completion of these schemes. Sir, another thing is there in JNNURM that the Government had laid several conditions.

MR. CHAIRMAN: Mr. Syed Aminul Hasan Jafri, you come with supplementary. You are explaining the whole difficulties of the project under JNNURM. You should come with thorough preparation to the House. Why you are explaining all these things here. The Minister for Municipal Administration and Urban Development will explain and you come with supplementary. It will save the valuable time of the august House.

11.20 a.m./grr/
06.220212

శ్రీ యం. మహీధర్ రెడ్డి ( కందుకూరు ) : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన దానికి సమాధానం చెప్పేటప్పుడే నేను చాలా స్పష్టంగా తెలియజేయడం జరిగింది. 76 ప్రాజెక్టులు పూర్తయ్యాయి, 72 ప్రాజెక్టుల్లో 75 శాతం కంటే ఎక్కువ పని పూర్తయిందని చెప్పాను. దానర్థం – మిగతా ప్రాజెక్టులలో అసలు పనే మొదలు పెట్టలేదని కాదు. మిగతా ప్రాజెక్టులు వివిధ దశలలో వున్నాయి. 50 నుంచి 75 శాతం వరకు పనులు పూర్తయిన ప్రాజెక్టులు 54 వున్నాయి. 25 నుంచి 50 శాతం వరకు పనులున్న ప్రాజెక్టులు 33 వున్నాయి. 25శాతం కన్నా తక్కువ పనులు జరిగిన ప్రాజెక్టులు 177 వున్నాయి. ఇవన్నీ వివిధ దశలలో పురోగతిలో వున్నాయి. కేవలం ఒకటిన్నర నెల మాత్రమే మిగిలి వుంది, ఈ కాలం లోపల ఈ పనులు పూర్తవుతాయా? అని గౌరవ సభ్యులు సందేహాన్ని వ్యక్తం చేశారు. ఈ పనులను పూర్తి చేయడానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రెండు సంవత్సరాలు అదనంగా కాల పరిమితిని పెంచడం జరిగిందనే విషయాన్ని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. కొన్ని కండిషన్స్‌ను laid down చేశారు, వాటిని fulfill చేశారా? అని అడిగారు. అన్ని కండిషన్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఫుల్‌ఫిల్ చేసిందనే విషయాన్ని మీద్వారా సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. పనులు ఏ మేరకు జరిగాయో ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తాను ఇవ్వవలసిన నిధులన్నీ కూడా విడుదల చేయడం జరిగింది. ఫర్‌దర్‌గా ఎప్పుడైతే నోడల్ ఏజన్సీ నుంచి నిధుల కోసం విన్నపం వస్తుందో దానికి అనుగుణంగా నిధులు విడుదల చేయబడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధుల విడుదలకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు గానీ, అడ్డంకులు గానీ లేవు.

## గిరిజనులకు సంక్షేమ పథకాలు

ప్రశ్న నెం .5913(44) .. సర్వశ్రీ ఎస్.జగదీశ్వర్ రెడ్డి, కనుకుల జనార్ధన్ రెడ్డి .. ఎంఎల్‌సి లు

గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కొంత మంది శాసనసభ్యులు విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లాలోని ఏజన్సీ ప్రాంతాలను సందర్శించారన్న విషయం వాస్తవమేనా?

ఆ) శాసనసభ్యులు, గిరిజనుల జీవన పరిస్థితిని చూసిన మీదట సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు పరచాలని తీర్మానించారన్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గిరిజన సంక్షేమ శాఖామంత్రి (శ్రీ పి. బాలరాజు)

అ) అవునండీ

ఆ) అవునండీ

ఇ) ప్రతిపాదనలు ప్రభుత్వ క్రియాశీల పరిశీలనలో వున్నాయి.

శ్రీ యస్.జగదీశ్వర్ రెడ్డి ( స్థానిక సంస్థలు ) : అధ్యక్షా, ఈ మధ్య కాలంలో మీరు అలాగే అసెంబ్లీ స్పీకర్‌గారు – ప్రజాప్రతినిధులైన శాసనసభ సభ్యులను మరియు శాసన మండలి సభ్యులను గిరిజన ప్రాంతాలకు తీసుకెళ్లి గిరిజన సమస్యలపై అధ్యయనం చేసి, వారి సమస్యలపై అవగాహన కల్పించినందుకు మీ ఇరువురికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యయనం చేసిన సమస్యలలో కొన్నింటిని ఐడెంటిఫై చేసి ముగింపు సమావేశంలో అసెంబ్లీ స్పీకర్‌గారు 'అరకు డిక్లరేషన్' ప్రకటిస్తూ, గిరిజనుల స్థితిగతులను బాగు చేయడానికి కొన్ని ప్రపోజల్స్ తయారుచేసి ప్రభుత్వానికి ఇచ్చినట్లుగా వార్తాపత్రికలలో చూశాం . ఆ ప్రపోజల్స్ మీకెంత వరకు అందాయి? ఆ ప్రపోజల్స్ మీకు అంది వుంటే – వాటి అమలుకు అయ్యే ఖర్చు ఎంత, వాటిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోబోతోందో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. బాలరాజు ( పాడేరు ) : అధ్యక్షా, ఇటీవల తమరు అలాగే శాసనసభ సభాపతి గారి నాయకత్వంలో – మన ఉభయ సభలకు మొదటిసారిగా ఎన్నికైన సభ్యులను గిరిజన ప్రాంతాలలో

వుండే ప్రజల స్థితిగతులను అధ్యయనం చేసే నిమిత్తం అక్కడికి వచ్చిన సందర్భంగా మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, గిరిజన సంక్షేమం కోసం ఇప్పటికే అనేకమైన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వపరంగా జరుగుతున్నాయి. అందులో ప్రధానంగా – విద్య, వైద్యం, రహదారి సదుపాయం, గృహ నిర్మాణం, తాగునీరు అందించే కార్యక్రమాలన్నీ కూడా జరుగుతున్నాయి.

మిస్టర్ ఛైర్మన్ః అరకు డిక్లరేషన్‌లో చేసిన ప్రతిపాదనలేమిటి? అవెంత వరకు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయో చెప్పండి.

శ్రీ పి. బాలరాజుః అధ్యక్షా, గిరిజనుల స్థితిగతులపై అధ్యయనం కోసం మీరు విశాఖ ప్రాంతానికి వచ్చి, ఆ మూడు రోజులు మీరు చర్చించిన పిమ్మట, ఆ అంశాలను ప్రభుత్వ దృష్టికి, అలాగే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురాగా – గౌరవ ముఖ్యమంత్రిగారు సదరు అంశాల మీద తక్షణమే స్పందించి, కొన్ని కార్యక్రమాలకు సంబంధించి వారు విశాఖలో సూత్రప్రాయంగా ప్రకటన చేయడం జరిగింది. ఆ కార్యక్రమంలో వారు పాల్గొనడానికి ప్రయత్నించినప్పటికీ వాతావరణం అనుకూలించక..

మిస్టర్ ఛైర్మన్ః ఏ ఏ ప్రపోజల్స్ చేశారో చెప్పండి.

శ్రీ పి. బాలరాజుః తొమ్మిది అంశాలకు సంబంధించి వారు ప్రకటన చేయడం జరిగింది. 1. ఒకటిన్నర లక్షల మంది గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ ఇచ్చి ఒక ట్రైబల్ స్కిల్ మిషన్ ను ఏర్పాటు చేయడం – 2. గిరిజన ప్రాంతాలలో విద్యా ప్రమాణాల మెరుగుదల – 3. గిరిజన ప్రాంతాలలో వైద్య, ఆరోగ్య కార్యక్రమాలను బలోపేతం చేయడం – 4. 599 గిరిజన గ్రామాలకు విద్యుదీకరణ చేయడం – 5. 4512 గిరిజన గ్రామాలకు రహదారి నిర్మాణం చేయడం – 6. 7213 గిరిజన గ్రామాలకు రక్షిత మంచినీటిని అందించడం – 7. రెండున్నర లక్షల గిరిజన కుటుంబాలకు సాచ్యురేషన్ పద్ధతిలో గృహ వసతి కల్పించడం – 8. రెండు లక్షల కుటుంబాలకు, ఒక్కొక్క కుటుంబానికి ఒక హెక్టారు చొప్పున ఆర్ఓయఫ్ఆర్ భూమి గానీ, లేదా ఇదివరకు అసైన్‌మెంటు ద్వారా ఇచ్చిన భూమి గానీ ఎంపిక చేసి, అందులో పళ్ల తోటల పెంపకం ఏర్పాటు చేసే కార్యక్రమం – ఇది వరకే 2010లో గిరిజన సాధికారత అనే ఒక కార్యక్రమాన్నీ ప్రభుత్వం ఏర్పాటు చేసి అన్ని ఐటిడిఏ లకు ఐఏయస్ అధికారులను నియమించే ప్రయత్నం చేస్తోంది. ఆ తొమ్మిది అంశాలలో అన్ని ఐటిడిఏలకు ఐఏయస్ అధికారులను నియామకం చేసే అంశాన్ని కూడా పొందుపరచడం జరిగింది. ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలకు అదనంగా ఈ కార్యక్రమాలను కూడా జోడించి, 2012-13వ సంవత్సరం బడ్జెటులో

వీటికి నిధులు కేటాయించి, ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ కార్యక్రమాలను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం

ప్రశ్న నెం . 6206(45) .. సర్వశ్రీ యలమంచిలి వెంకట బాబూ రాజేంద్రప్రసాద్, చిగురుపాటి వరప్రసాద్, వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి .. ఎంఎల్‌సి లు

గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం ప్రస్తుతం ఏ దశలో ఉన్నది?

ఆ) ఈ ప్రాజెక్టును షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయడానికి తీసుకున్న చర్యలేమిటి?

భారీ, మధ్య తరహా సాగునీటి శాఖామంత్రి ( శ్రీ పి. సుదర్శన్‌రెడ్డి)

అ) జలయజ్ఞం క్రింద ప్రాధాన్యతనిచ్చి కొనసాగిస్తున్న ప్రాజెక్టులలో పులిచింతల ప్రాజెక్టు ఒకటి. ఈ ప్రాజెక్టును 2011, జూన్ నాటికి క్రెస్ట్ స్థాయి వరకు పూర్తి చేయడమయింది. రేడియల్ గేట్లను అమర్చడానికి స్థంభాలను నిలబెట్టి, హైడ్రో మెకానికల్ పనులు పురోగతిలో వున్నాయి.

ఆ)ప్రస్తుతం కాల పరిమితిగా నిర్ణయించిన పనిని 31.12.2012 కల్లా పూర్తి చేయడానికి వీలుగా పనిని వేగవంతం చేయడానికి ఎప్పటికప్పుడు అన్ని ప్రయత్నాలు చేయడమయింది.

శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ః అధ్యక్షా, ఈ పులిచింతల ప్రాజెక్టు దశాబ్దాల తరబడి కొనసాగుతోంది. కృష్ణా డెల్టా క్రింద 13.5లక్షల ఎకరాలకు సంబంధించి రైతాంగానికి ఉపయోగపడే ఒక మంచి ప్రాజెక్టు. గౌరవనీయులైన మంత్రివర్యులు మాట్లాడుతూ – జలయజ్ఞం క్రింద దీనికి ప్రాధాన్యతనిచ్చి కొనసాగిస్తున్నామని చెప్పారు. జలయజ్ఞం క్రింద ప్రాధాన్యతనిచ్చి ఈ ప్రాజెక్టును కొనసా...........గ దీస్తున్నారు అధ్యక్షా! 2004 లో ప్రాధాన్యత క్రమంలో ఉన్న ప్రాజెక్టులలో, మూడు సంవత్సరాలలో పూర్తి చేసే ప్రథమ దశ ప్రాజెక్టులలో దీన్ని పేర్కొన్నారు. యాక్చువల్‌గా షెడ్యూల్ ప్రకారం ఈ ప్రాజెక్టు 2007నాటికి పూర్తి కావాలి. ఇప్పుడు మనం 2012సంవత్సరంలో ఉన్నాం . 2012 డిసెంబర్ 31 వరకు దీన్ని పూర్తి చేస్తామంటున్నారు. అక్కడ జరిగే పనులను చూస్తే అది కూడా నమ్మకం కలగడం లేదు. మొన్న జరిగిన డిఆర్‌సిలో స్థానికంగా వుండే ఇంజినీర్లను అడిగితే 2013 చివరి నాటికేమైనా పూర్తవుతుందేమోనని

చెప్పారు. ఇది ఎప్పటికి పూర్తవుతుందో ఖచ్చితంగా మంత్రిగారిని చెప్పమనండి. ఇది మంత్రిగారి మాటా, లేక అధికారుల మాటా? 4 టియంసిల నీటిని అక్కడ నిల్వ చేస్తామని మూడు సంవత్సరాల నుంచీ చెబుతూనే వున్నారు. రేపు జూన్‌కల్లా నిల్వ చేస్తారా? లేదా స్పష్టంగా చెప్పాలి. అత్యంత ముఖ్య మైన మూడవ అంశం ఏమంటే – ఆర్ అండ్ ఆర్ క్రింద గుంటూరు మరియు నల్గొండ జిల్లాలలో ముంపు ప్రాంతాలకు సంబంధించి చేపడుతున్న చర్యలేమిటి? అక్కడ గ్రామాలలో కనీసం ల్యాండ్ అక్విజిషన్ చేయలేదు. అక్కడి గ్రామస్తులను తీసుకెళ్లి వేరే చోట పెట్టలేదు. పునరావాసం కల్పించకుండా అసలు ఈ ప్రాజెక్టు ఎలా పూర్తవుతుంది? కాంట్రాక్టర్లను అడిగితే – గవర్నమెంటు బిల్లులను చెల్లించడం లేదంటు న్నారు. గవర్నమెంటును అడిగితే – మాదగ్గర నిధులున్నాయని చెబుతున్నారు. అసలు తప్పు ఎవ రిది? ఆ విషయంపై స్పష్టంగా చెప్ప వలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.11.30

కెఎన్‌ఏ/విఎస్‌ఆర్

డా. రాయపాటి శ్రీనివాస్ ( స్థానిక సంస్థలు ) ః అధ్యక్షా, పులిచింతల ప్రాజెక్టును ప్రాధాన్యతగల ప్రాజెక్టుగా తీసుకుని పూర్తి చేయడానికి మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నందుకు వారిని అభినందిస్తున్నాను. గత మాసంలోకూడా వారు పులిచింతల ప్రాజెక్టును సందర్శించడం జరిగింది. ఆ సందర్భంలో నేను కూడా వెళ్లాను. ఏదేమైనా 2012, డిసెంబరు31, నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలంటే అధికార యంత్రాంగం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం, బాధ్యత ఎంతైనా ఉన్నదని నా వ్యక్తిగత అభిప్రాయంగా చెబుతూ, మంత్రిగారిని ఈ ప్రాజెక్టు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి ( బోధన్ ) ః అధ్యక్షా, పులిచింతల ప్రాజెక్టు చాలా ప్రాధాన్యమైన దృష్ట్యా, దానిని ప్రయారిటీలో పెట్టడం జరిగింది. అదే విధంగా, సభ్యులు ఎప్పటిలోగా పూర్తిచేస్తారని అడిగారు. గత సంవత్సరం ఏప్రియల్ నుండి జనవరి వరకు కొంత సమస్యలు ఎదురయ్యాయి. వరదల కారణంగా రెండు సంవత్సరాలు కాపర్ డాం కొట్టుకుపోయింది. అదే విధంగా కాంట్రాక్టర్లు వేసిన అప్రోచ్ రోడ్లు కూడా ఫ్లడ్స్ వచ్చినప్పుడు కొట్టుకుపోవడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకొని కంట్రాక్టర్లతో మీటింగ్ పెట్టుకొని అన్ని విధాలుగా ప్లాన్స్‌ను ఫైనల్ చేసి ఇవ్వడం జరిగింది. ఆర్ అండ్ ఆర్ కి సంబంధించి చెప్పాలంటే– నల్గొండ జిల్లాలో 13 గ్రామాలు, గుంటూరులో 15 గ్రామాలు పోయాయి. కేవలం రెండు గ్రామాలకు తప్ప మొత్తం 28 గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ఫార్మాలిటీస్ ప్రభుత్వం తరఫున పూర్తి చేయడం జరిగింది. రోడ్లు, చదువు, ఎలక్ట్రికల్ పోల్స్, త్రాగునీటి సదుపాయం, ఇళ్లు కట్టుకోవడానికి డబ్బులు ఇవ్వడం జరిగింది. నష్టపోయిన రైతుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. ఆ విధంగా కేవలం ఆర్ అండ్ ఆర్ క్రింద రూ.113కోట్లను ఖర్చు చేశాము. లాండ్ ఎక్విజిషన్ కింద

ఇప్పటివరకూ రూ.314కోట్ల విలువైన భూమిని ఎక్వైర్ చేయడం జరిగింది. దీనికి 24, 277 ఎకరాల స్థలం అవసరమున్నది. ప్రస్తుతం మొత్తం 1255 ఎకరాలు ఉన్నది. మిగిలిన దానిని కూడా త్వరలో పూర్తి చేస్తాము.

మిస్టర్ ఛైర్మన్ : ఎప్పటిలోగా పూర్తిచేస్తారని సభ్యులు అడుగుతున్నారు.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : ఇది అన్ని రీజియన్స్‌కు సంబంధించినటువంటి ప్రాజెక్టు అధ్యక్షా, కాబట్టి దీనిపై బాగా అధ్యయనం చేస్తూ, ఎప్పటికప్పుడు రెవ్యూ చేస్తూ, 2012 డిసెంబరు నాటికల్లా పూర్తి చేయడానికి నూరు శాతం కృషి చేస్తామని మనవి చేస్తున్నాను. కేవలం సివిల్ పనులు తొంభై శాతం ఉన్నాయి. గేట్లు ఏర్పాటు చేయడానికి స్టీల్ పర్చేజ్ వంటి పనులు పది శాతం ఉన్నది. తప్పనిసరిగా ఈ ప్రాజెక్టుని 2012, డిసెంబరునాటికల్లా పూర్తిచేస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ వైపునుండి హర్షధ్వానాలు)

## జి.హెచ్.ఎం.సి. పరిధిలోని వాణిజ్య సంస్థలు ఆస్థిపన్నును చెల్లించుట

ప్రశ్న నెం.6248 (46)

శ్రీ కనుకుల జనార్ధన రెడ్డి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) పెక్కు కంపెనీలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాలు గత అనేక సంవత్సరాల నుండి ఆస్తి పన్ను చెల్లించనందున గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను పరిధులలో బకాయిలు అనేక వందల కోట్ల రూపాయలకు పెరిగిపోయాయన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, పన్ను ఎగవేతదారుల నుండి పన్నులను వసూలు చేయడానికి తీసుకున్న చర్య ఏమిటి?

**గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు : శ్రీ యం. మహీధర్ రెడ్డి**

అ)	అవునండీ.

ఆ)	ఆస్తి పన్ను వసూలు చేయడం కోసం ఈ క్రింది చర్యలను తీసుకోవడమవుతున్నది.

* 2011, జూన్ నెలలో మొత్తం 2,71,987 డిమాండు బిల్లులను జారీ చేయడమయింది.
* డిమాండు బిల్లులకు స్పందించని ఆస్తి పన్ను చెల్లింపుదారులకు 1,45,490 డిమాండు నోటీసులను జారీ చేయడమయింది.
* వసూళ్ల మెరుగుదల కోసం రెవెన్యూ అధికారులతో వారంవారీగా సమీక్షా సమావేశాలను నిర్వహించడం.
* క్షేత్ర సిబ్బంది అందరికీ దినసరి లక్ష్యాలను నిర్ణయించడం.
* అధిక మొత్తాలలో పన్నును ఎగవేసే వారిని స్వయంగా ఎదుర్కొనే బాధ్యతను డిప్యూటీ కమీషనర్లు, మదింపు అధికారులు, రెవెన్యూ అధికారులు వంటి సీనియరు మునిసిపలు అధికారులకు అప్పగించడమయింది.
* బకాయిలు రాబట్టడం కోసం అధిక మొత్తం పన్ను ఎగవేతదారులకు జప్తు వారంటులను అందించడమవుతున్నది.
* పత్రికా ప్రకటనలు, హోర్డింగులపై ప్రకటనల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడం.
* ఆస్తి పన్ను చెల్లించవలసిందిగా కోరుతూ పౌరులకు బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపించడం.
* ఎలక్ట్రానిక్ మీడియాలో టి.వి. స్క్రోల్స్ ద్వారా అవగాహన కల్పించడం.
* లక్కీడ్రా ద్వారా నగదు ప్రోత్సాహక పథకాలను ప్రవేశ పెట్టడం.
* వసూళ్లలో పారదర్శకత, జవాబుదారీతనం, ఆటోమైజేషన్ కోసం హ్యాండ్ హైల్డ్ కంప్యూటర్లను ప్రవేశపెట్టడం
* ఇ-సేవ, సిటిజన్ సర్వీసు సెంటర్లు, ఆన్-లైన్, బిల్ కలెక్టర్ల ద్వారా ఆస్తి పన్ను చెల్లింపుకు వీలు కల్పించడం

శ్రీ కనుకుల జనార్ధన రెడ్డి ( నామినేటెడ్ ) ః అధ్యక్షా, మంత్రిగారు అవునని ఒప్పుకున్నందుకు ధన్యవాదాలు. రెండవది, 2,71,987 బిల్లులు, 1,45,490 నోటీసులు ఇచ్చామని అన్నారు. ఎన్ని సంవత్సరాలనుండి ఈ బకాయిలు ఉన్నాయి? అప్పటినుండి ఇప్పటిదాకా ఎందుకు వసూలు చేయలేదు? ఎంత మొత్తం వసూలు చేయాలి? మాకున్న సమాచారం ప్రకారం వందలకోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. ఒక్కొక్క హోటల్ గానీ, ఒక్కొక్క ఫ్యాక్టరీ గాని 19కోట్లు, 12కోట్లు, 11కోట్లు, 5కోట్లు ..... ఈ విధంగా బకాయిలు ఉన్నాయి. ఇంత భారీ మొత్తం బకాయిలు ఉండేంతవరకూ జిహెచ్ఎమ్‌సి ఏమి చేసింది. మొత్తం సొమ్మును ఎప్పటివరకూ వసూలు చేయగలుగుతారు? అప్పు తీసుకుంటే 'మితి' కట్టాలి. కానీ, మనమే ఎదురు డబ్బులు కట్టే పరిస్థితి రాకూడదు కదా! ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా, ఎస్ఎమ్ఎస్‌ల

ద్వారా బకాయిలను చెల్లించమంటే దానికి ఎంత ఖర్చు అవుతుంది? అసలు ఇప్పటిదాకా ఎందుకు వసూలు చేయలేదు, ఇది ఎవరి బద్ధకం? మొత్తం రావలసిన సొమ్ము ఎంత ఎప్పటివరకూ రాబడతారనేది మేము మంత్రిగారిని తమద్వారా అడుగుతున్నాము.

శ్రీ ఎమ్.ఎస్. ప్రభాకరరావు ( స్థానిక సంస్థలు ) : సార్, ప్రాపర్టీ టాక్స్ విషయంలో మన దృష్టి అంతా చిన్నవాళ్లపైన పెడుతున్నాము. రాష్ట్రానికి సంబంధించిన ప్రాపర్టీలను గుర్తించారా? దానినుండి ఎంత బకాయి రావలసి ఉంది? మా దగ్గర ఉన్న సమాచారం మేరకు రాష్ట్రప్రభుత్వానికి సంబంధించి దాదాపు 1185 ప్రాపర్టీస్‌ను గుర్తించడం జరిగింది. దానివల్ల మొత్తం రూ.71.69 కోట్లు రాబట్టవలసి ఉంది. ఈ డబ్బును వసూలు చేశారా? లేదా? ఎప్పటిలోగా వసూలు చేస్తారు? అని అడుగుతున్నాము. ఇందులో రాజకీయనాయకులు ఉన్నారు, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు కూడా ఉన్నారు సార్. పార్టీలకు సంబంధించిన భవనాలు కూడా.........

(ఎమ్.ఐ.ఎమ్. సభ్యులవైపు నుండి అంతరాయం)

శ్రీ ఎమ్. మహీధర్ రెడ్డి : అధ్యక్షా, నాన్ రెసిడెన్షియల్ కాటగిరీకి సంబంధించి సభ్యులు ప్రశ్న అడిగారు. ఇందుకు సంబంధించి టార్గెట్ డిమాండ్ 1.4.2011 నాటికి రూ.553.45కోట్లు ఉన్నది. ఇందులో 101.60కోట్లు ఇంట్రెస్ట్ కలిసి ఉన్నది. మొత్తం 2,71,987 ప్రాపర్టీస్‌కు సంబంధించిన వివరాలు ఇవి. దీనికి సంబంధించి రూ.251.17కోట్ల రూపాయలను ఇంతవరకూ వసూలు చేయడం జరిగింది. ఇంకా బ్యాలెన్స్ దాదాపు రూ.302కోట్ల రూపాయలు వసూలు చేసే దిశగా ఉన్నాము. రోడ్డు వైడెనింగ్‌లో కూలగొట్టబడిన వాటికి, కొన్ని అసెస్‌మెంట్ నంబర్లు డిలేట్ కాబడినవి, నాట్ ట్రేస్‌డ్, లాక్ చేయబడినవి, కొన్ని కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు, బిఐఎఫ్ఆర్ కేసులు తదితరకేసులకు సంబంధించి సుమారు రూ.150కోట్ల రూపాయలు ఆగి ఉన్నదని సభ్యులకు తెలియచేస్తున్నాను. టాప్ డీఫాల్టర్స్ లిస్ట్ కావాలని సభ్యులు అడిగారు. ఖచ్చితంగా వారికి ఆ లిస్ట్ అందచేయడం జరుగుతుంది. ఇందులో గాంధీ భవన్ ఉందాలేక ఎన్‌టిఆర్ భవన్ ఉందా అని నేను మాట్లాడబోను. ఏ భవనం ఉన్నా ప్రాపర్టీ టాక్స్ విషయమై ప్రైవేటు ప్రాపర్టీలపై మేము ఉక్కుపాదం మోపి వసూలు చేసేది ఖాయం.

ఉ. 11.40/ఐకెఆర్/విడికె

రెండవది, అసలే బకాయిలు వసూలు చేయకుండా ప్రభుత్వం ప్రకటనల పేరుమీద, హోర్డింగ్‌ల పేరుమీద, బల్క్ ఎస్ ఎమ్ ఎస్‌ల పేరుమీద అధికంగా ధనాన్ని ఖర్చు చేస్తున్నట్లుగా గౌరవ సభ్యులు చెబుతున్నారు. నాన్ రెసిడెన్షియల్ పన్నులు గాని మరే ఇతర పన్నులు గానీ సకాలంలో చెల్లించకపోతే ఆ యజమానుల నుంచి పన్ను మొత్తానికి పీనల్ ఇంటరెస్ట్‌ని కూడా కలిపి ఖచ్చితంగా వసూలు చేయడం

జరుగుతుంది. ఈ రకంగా మొండి బకాయిదారుల వద్ద నుంచి వసూలు చేసిన మొత్తం నుంచి పై ఖర్చులన్నింటికీ ధనాన్ని సర్దుబాటు చేయడం జరుగుతుంది. మరో విషయం ఏమిటంటే, ఏ తేదిలోగా, ఏ ఏ ప్రాంతాలలో ప్రజలు పన్నులు చెల్లించాలో పన్నుల చెల్లింపులపై వారికి సరైన అవగాహన కల్పించవలసిన బాధ్యత అన్ని మునిసిపాలిటీలపై ఉందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, మొండి బకాయిదారుల నుండి ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తామని గౌరవ మంత్రిగారు చెబుతున్నారు. ఈ పన్నుల వసూలు ఎప్పటిలోగా చేస్తారు? పన్నులు చెల్లించని వారిపై ఏమి చర్య తీసుకుంటారు? కొన్ని భవనాలు రహదారుల విస్తరణ కార్యక్రమంలో కూల్చివేయడం జరిగిందని కూడా మంత్రిగారు చెబుతున్నారు. ఫారెస్ట్ డిపార్టుమెంటు నుంచి రూ. 1.76 కోట్లు, ఆంధ్రప్రదేశ్ భవన్ నుంచి రూ. 1.70 కోట్లు, ఇంజనీరింగ్ క్వార్టర్స్ నుంచి రూ. 7.00 కోట్లు, సి.పి.డబ్ల్యు డిపార్టుమెంటు నుంచి రూ. 5.40 కోట్లు, హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ నుంచి రూ. 4.00 కోట్లు పన్నుల బకాయిలు ఉన్నాయి. వీటి వద్ద నుంచి పన్నుల వసూలు ఏ విధంగా చేస్తారో తెలియజేయాలని మంత్రిగారిని తమరి ద్వారా అడుగుతున్నాను.

SRI SYED AMINUL HASAN JAFRI: Sir, what happened in the last December About top 1000 defaulters have been shown, from whom, the arrears to be recovered is shown to a tune of Rs.216.00 Crores. But, as on 31.01.2012, the same top 1000 defaulters say that only Rs.114.00 Crores of amount is due to be paid.

MR. CHAIRMAN: You don’t come with supplementary. Whatever you want to ask, you convert it into debate.

SRI SYED AMINUL HASAN JAFRI: Sir, I want to know, how much amount has been recovered during the last ONE month from those top 1000 defaulters?

MR. CHAIRMAN: You go on questioning this….how many times, you want to put the questions?

శ్రీ ఎం. మహీధర్‌రెడ్డి : అధ్యక్షా, అరియర్స్‌తో సహా పన్నులు చెల్లించని మొండి బకాయిదారులపై ఏ విధమైన చర్య తీసుకుంటున్నారని సభ్యులు అడుగుతున్నారు. వారిపై మేము తీసుకుంటున్న చర్యలను సభ్యులకు సోదాహరణంగా చదివి వినిపించడం జరిగింది. దీనికి సంబంధించి హెచ్చు మొత్తంలో పన్నులు చెల్లించవలసిన మొండి బకాయిదారుల నుంచి పన్ను వసూలు చేసే కార్యక్రమాన్ని ఉన్నతాధికారులకు అప్పచెప్పడం జరిగింది. గతంలో కంటే ప్రస్తుతం మెరుగైన రీతిలో మేము పన్ను వసూలు చేస్తున్నాము. ఇంకా మెరుగ్గా బకాయిదారుల నుంచి పన్ను వసూలు చేయడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. ఇది కేవలం డబ్బుల మీద పన్నుకు సంబంధించిన విషయం కాదు. ఆస్థులకు సంబంధించిన పన్ను వసూలు కార్యక్రమం. కావున సంబంధిత అధికార యంత్రాంగమంతా

అహర్నిశలు శ్రమిస్తూ పన్నుల వసూలు చేసే కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నది. పన్నుల వసూలుకు సంబంధించిన జాబితా మేము గౌరవ సభ్యులకు త్వరలోనే పంపిస్తాము. టాప్ 1000 మంది బకాయిదారుల జాబితాను సభ్యులు అడుగుతున్నారు. మా దగ్గర టాప్ 500 మందికి సంబంధించిన బకాయిదారుల జాబితా మాత్రమే ఉన్నది. ఆ జాబితాను త్వరలోనే మేము సభ్యులకు అందజేస్తాము. గడచిన రెండు నెలల కాలంలో ఎంతమంది బకాయిదారులనుంచి పన్ను వసూలు చేశామనే వివరాలు కూడా గౌరవ సభ్యులకు అందచేస్తామని తమరి ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఆస్థి పన్ను మదింపు విషయంలో ఇటీవల నివాస ప్రాంతాలకు కూడా రాష్ట్ర స్థాయిలోనే రివిజన్ చేయడం వల్ల ఎక్కువ పన్నులు ప్రభుత్వం విధించడం జరిగిందని ప్రజల్లో ఆందోళన ఉంది. ఈ విషయాన్ని గతంలో కూడా సభలో చర్చించడం జరిగింది. చట్ట ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి టాక్స్ రివిజన్ చేయవలసి ఉంది. వచ్చే సంవత్సరానికి టాక్స్ రివిజన్ చేసి ఐదు సంవత్సరాల కాలం పూర్తవుతుంది. కాబట్టి వచ్చే సంవత్సరంలో టోటల్‌గా టాక్స్ రివిజన్ చేయవలసిన అవసరం ఉంది. ఈ టాక్స్ రివిజన్ చేసే ప్రక్రియలో భాగంగా ఒక నెలలో ఈ రివిజన్ ప్రక్రియను పూర్తి చేసి నోటిఫికేషన్ విడుదల చేయవలసిందిగా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వెళుతున్నాయి. టాక్స్ రివిజన్ ప్రక్రియ ఆ విధంగా ఆదరాబాదరాగా చేయడం వల్ల మున్సిపాలిటీ వారు సరిగా దృష్టి కేంద్రీకరించలేక, ప్రజాభిప్రాయ సేకరణ చేయలేకపోతున్నారు. క్లాసిఫికేషన్ కూడా సరిగా చేయలేకపోతున్నారు. జోనల్ సిస్టమ్ సరిగా జరగక నివాస ప్రాంతాలను, కమర్షియల్ ప్రాంతాల క్రింద మరియు కమర్షియల్ ప్రాంతాలను నివాస ప్రాంతాలుగా చూపించడం జరుగుతున్నది. కాబట్టి ఈ టాక్స్ రివిజన్ నోటిఫికేషన్ విడుదల చేయడానికి ముందుగా కనీసం ఆరు నెలల సమయాన్ని కేటాయించి ఈ ప్రక్రియపై దృష్టి సారించాలని అన్ని మున్సిపాలిటీలకు ప్రభుత్వం తగినటువంటి ఆదేశాలను జారీ చేసినట్లయితే, టాక్స్ రివిజన్ ప్రక్రియ ఆదరాబాదరాగా కాకుండా అంతా సవ్యంగా జరగడానికి అవకాశముందని తమరి ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ ఎం . ఎస్ ప్రభాకరరావు: అధ్యక్షా, క్రింద షాపు, పైన ఇల్లు ఉన్న సందర్భంలో, పైన ఉన్న గృహానికి కూడా క్రింద ఉన్న కమర్షియల్ షాపుకి విధించిన పన్ను మాదిరిగానే పన్నును విధిస్తున్నారు. ఈ విషయంలో సరైన న్యాయం చేయాలి. (మైకు లేకుండా)

శ్రీ ఎం. మహీధర్‌రెడ్డి : అధ్యక్షా, గతంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మునిసిపాలిటీల పరిధిలో ఉన్న ఆస్థి పన్నులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలు మునిసిపాలిటీలయొక్క ఆలోచనలకు, విధానాలకు వ్యతిరేకంగా ఏదైతే క్యాప్‌ను బిగించడం జరిగిందో, ఆ 74 వ అధికరణం క్రింద సవరణలు ఆ క్యాప్‌వరకే

తీసివేయడం జరిగింది. మునిసిపాలిటీలు వారి పరిధిలో ఉన్న ఆస్థులకు సంబంధించిన పన్నులను నిర్ధారించే హక్కును మునిసిపాలిటీలకే యివ్వడం జరిగింది.

రెండవది, ఈ ప్రభుత్వం ఆస్థి పన్నును అధిక మొత్తంలో పెంచడం జరిగిందని, నాన్ రెసిడెన్షియల్ ఏరియాలను రెసిడెన్షియల్ ఏరియాలుగానూ మరియు రెసిడెన్షియల్ ఏరియాలను నాన్ రెసిడెన్షియల్ ఏరియాలుగానూ చూపించడం జరిగిందని సభ్యులు చెబుతున్నారు. వీటన్నింటి సవరణలకు సంబంధించి తగు సమయాన్ని అన్ని మునిసిపాలిటీలకు ఇవ్వడం జరిగింది. ఎక్కడైనా ఇటువంటి పొరపాట్లు జరిగివుంటే ఆ పొరపాట్లకు సంబంధించి సవరణలు చేసుకోవడానికి అప్పీలు ఫైల్ చేసుకునే అవకాశం ప్రతి ఒక్కరికీ ఇవ్వడం జరిగింది. ఆ రకంగా చేసుకున్న ప్రతీ అప్పీలును పైస్థాయి అధికారుల యొక్క పరిశీలనలో పరిష్కారం చేయడం జరిగింది. ఇంకనూ పరిష్కారం కాని అప్పీలుగాని లేక పరిష్కారం అయిన వాటిలో ఏదైనా పొరపాట్లు జరిగాయని భావించి ఉంటే దయచేసి ఈ విషయాన్ని సంబంధిత మునిసిపాలిటీల దృష్టికి ఇప్పటికైనా తీసుకురండి. మేము ఖచ్చితంగా ఆ పొరపాట్లను సవరించి వాస్తవ పరిస్థితులకనుగుణంగానే పన్నులు విధించడం జరుగుతుందని తమరి ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, నా పాయింట్‌ను మంత్రిగారు క్యాచ్ చేయలేదు. వచ్చే సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా టాక్స్ రివిజన్ చేయవలసి ఉంది. ఆ రివిజన్ చేసేటప్పుడు మళ్లీ అన్ని జోన్లను మారుస్తారు. ఆ జోన్లను డిసైడ్ చేయడంలోనే సరైనటువంటి విధానాన్ని అమలు పరచకుండా ఆదరాబాదరాగా చేయడం జరుగుతుంది. కాబట్టి ఆరునెలల ముందుగానే జోన్లను రీఆర్గనైజ్ చేయడానికిగానీ, మళ్లీ నోటిఫికేషన్ జారీ చేయడానికి గానీ తగిన ఆదేశాలను ప్రభుత్వం అన్ని మునిసిపాలిటీలకు పంపినట్లయితే, వారు ఈ ప్రక్రియను ఆరు నెలల ముందు నుంచి ప్రారంభిస్తారు. లేదంటే చివరి నిమిషంలో హడావిడిగా చేయడం వల్ల మళ్లీ వారు తప్పులు చేయడానికి అవకాశముంది. ఈ జోనల్ డిఫెక్ట్స్ వల్లనే ప్రజలకు ఎక్కువగా అన్యాయం జరుగుతుంది. వీటిని రెక్టిఫై చేయాలంటే మళ్లీ జోన్లను మార్చవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ఆరునెలల ముందుగానే తగిన ఆదేశాలను ప్రభుత్వం అన్ని మునిసిపాలిటీలకు పంపినట్లయితే, వారు తగిన సమయం తీసుకుని నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశముంటుందని తమరి ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం. సుధాకర్ బాబు ( అసెంబ్లీ ) : అధ్యక్షా, మా అపోజిషన్ లీడర్‌గారు ప్రజలపైన మళ్లీ పన్నులు వేయాలని చెబుతున్నారు. ప్రతీచోట ప్రజలపై యిప్పటికే పన్నుల విషయంలో మోయలేని భారాన్ని వేశారు. రూ. 4 వందల నుంచి రూ. 4 వేలకు పెంచడం జరిగింది. పన్నుల రివిజన్ కోసం అప్పీలు చేసుకోమని మంత్రిగారు చెబుతున్నారు. పన్నుల రివిజన్ పెట్టుకుంటే 20 శాతం మించి

తగ్గించడం లేదు. పన్నులు ఇప్పటికే చాలా వరకూ పెంచారు. వాటిని తగ్గించేందుకు మంత్రిగారు కృషి చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

MR. CHAIRMAN: (Addressing Sri M. Sudhakar Babu). You come with supplementary. Time is very precious.

శ్రీ ఎం. మహీధర్‌రెడ్డి : అధ్యక్షా, ఈ జోనల్ డివిజన్ అనేది రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెళ్లే సూచన కాదు. నాలుగు సంవత్సరాల క్రితమే ఈ జోన్స్ అన్నింటినీ కూడా ఐడెంటిఫై చేయడం జరిగింది. జోనల్ సిస్టమ్‌లో అప్పుడు నిర్ధారించబడిన విధంగా పన్ను రేట్లు ఆ ప్రాంతాల యొక్క పరిస్థితులను బట్టి, అక్కడ ఆర్థికంగా బలీయంగా ఉన్న ప్రాంతాలు, స్లమ్ ఏరియాలు, ఔట్‌స్కర్ట్స్‌ను బట్టి అప్పుడు నిర్ధారించబడినవి. వీటిని 5 సంవత్సరాలకొకసారి ఈ జోనల్ సిస్టమ్‌లో మార్పులు చేయదలచుకుంటే తదనుగుణంగా ఆ మార్పులను చేయడం జరుగుతుంది. వచ్చే సంవత్సరం మార్చి నెల తరువాత ఆ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది. ఇక్కడ అదనంగా పన్నులు పెంచిన కార్యక్రమం లేదు. ఇది అన్‌అసెస్డ్, అండర్ అసెస్డ్ అనేది గత కొన్ని సంవత్సరాలుగా ఏ మునిసిపాలిటీలలో కూడా పూర్తిగా క్షేత్రస్థాయి పరిశీలన జరగనందువల్ల పన్ను ఎగవేతదారులు భవనం కట్టుకున్నప్పటికీ కూడా ఎక్కడా ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించని వారు కొంతమంది అయితే, తీసుకున్న అనుమతులకన్నా, విరుద్ధంగా ఎక్కువ శాతం నిర్మాణాలు చేసిన వారు కొంతమంది ఉన్నారు. వీరందరినీ వాస్తవ పరిస్థితులకనుగుణంగా వాస్తవంగా పన్ను కట్టే వారితో సమానంగా వారికి కూడా ఎక్కువ కట్టిన భవనానికి సంబంధించి, అసలు అసెస్‌మెంటే చేసుకోని భవనాలను కూడా ఈ పన్ను పరిధిలోకి తీసుకువచ్చాము. ఉదాహరణకు వంద రూపాయల పన్ను చెల్లించటానికి గతంలో అనుమతి తీసుకుని భవన నిర్మాణం చేస్తూ ఉంటే, అదనంగా కట్టిన భవన నిర్మాణానికి మరో రెండు వందల రూపాయల కట్టవలసి ఉంటుంది. ఇప్పుడు ఆమొత్తం మూడు వందల రూపాయలు అయింది. ఆ మూడు వందలకు 30 శాతం లేక 40 శాతం పెరిగితే ఇంకో వంద రూపాయలు పెరుగుతుంది.

ఉ11.50

కానీ మనకు చూపించే అసెస్‌మెంట్‌దారుడు గతంలో ఎప్పుడో వేసిన వంద రూపాయల పన్నుతోపాటు ఇప్పుడు వేసిన నాలుగు వందల రూపాయల పన్నును చూపుతున్నాడు. ఈ మధ్య కాలంలో అతను అక్రమంగా కట్టుకున్న నిర్మాణానికి సంబంధించిన పన్ను ఎగవేతను గురించి ఎక్కడా కూడా మాట్లాడడంలేదు. అలాంటివారు ఎక్కువ మంది పన్ను పెరిగినట్లు చూపుతున్నారు. దయచేసి వాస్తవాలను గురించి, సంపూర్ణంగా వివరాలను చెప్పడానికి క్షేత్రస్థాయిలో మున్సిపల్ అధికారులు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పూర్తిస్థాయి అనుమతులు తీసుకోకుండా అధికంగా భవనాలు

నిర్మించుకొన్నవారికి, ఎక్కువ ప్లింత్ ఏరియాలో కట్టుకున్న నిర్మాణాలకు సంబంధించిన వారికి మాత్రమే ఈ పన్ను భారంగా కనిపిస్తుంది కానీ మధ్య తరగతి, పేదవారికి సంబంధించి ఎక్కడా కూడా పన్ను భారం వేయడం జరగలేదు. ఎక్కడైనా కొన్ని క్లరికల్ తప్పిదాలు జరిగి ఉంటే వాటిని వెనువెంటనే సరిదిద్దుకొని మా శాఖకు సంబంధించి అందరూ కూడా సెట్‌రైట్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. దయచేసి దీనిని గమనించమని కోరుతున్నాము. అలాగే వీరభద్రరావుగారు గానీ, ఇతర సభ్యులందరూ చేసిన సూచనల ప్రకారం రివిజన్ జరగబోతోందనే ఆలోచనతో కొద్దిపాటి సమయాన్ని వెసులుబాటు చేయమని చెప్పారు. ఖచ్చితంగా ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : రివిజన్‌కు ముందు ఐదు, ఆరు నెలలు టైమ్ కావాలనిఅడుగుతున్నారు.

శ్రీ యం.మహీధర్ రెడ్డి : ఐదు, ఆరు నెలలు ముందు పెంచడం ఎందుకు. ఐదు, ఆరు నెలలు ఆగితే సరిపోతుందని వారి మాట అధ్యక్షా.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, చట్ట ప్రకారంగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రివిజన్ జరుగుతుంది. ఇప్పుడు నాలుగు సంవత్సరాలైంది. నెక్స్ట్ ఇయర్ ఫిఫ్త్ ఇయర్. గడువు పూర్తయిన ఒక నెలలోనే రివిజన్ చేస్తున్నారు. అలా గాకుండా గడువుకు ఒక అయిదారు నెలల ముందుగా ఆ జోనల్ సిస్టమ్‌ను రివైజ్ చేసి నోటిఫికేషన్ ప్రిపేర్ చేస్తే న్యాయం జరుగుతుంది.

శ్రీ యం.మహీధర్ రెడ్డి : అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ సభ్యులకు ఒక విషయం తెలియజేయాలి. ఇది ఎక్కడా కూడా ప్రభుత్వం నిర్ధారించేది కాదు. క్షేత్రస్థాయిలో ఏ మున్సిపాలిటీకి ఆ మున్సిపాలిటీ వారు జోనల్ సిస్టమ్‌ను కానీ, పన్నుల పెంపుదలను కానీ వారే నిర్ధారించి ప్రజల సౌకర్యార్థం దానిని నోటిఫై చేసి నోటిఫికేషన్‌ను బోర్డులో పెట్టడం జరుగుతుంది. ఆ నోటిపికేషన్ మీద సంబంధిత ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను గానీ, సూచనలు గానీ, సలహాలను గానీ పరిగణనలోకి తీసుకున్న తరువాత కేవలం ముప్పై, నలభై రోజుల తర్వాత ఫైనల్‌గా నిర్ధారించి లోకల్‌గా గజెట్ చేయడం జరుగుతుంది. అంతేగానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ రకంగా పెంచు అని చెప్పడం కాదు. ఎక్కడైనా అవకతవకలు జరిగితే వాటిని సవరించడానికి మాత్రమే ఈ రాష్ట్ర ప్రభుత్వం తగు సూచనలు, సలహాలు ఇస్తుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: **LCQ No. 6171 (47)** is postponed at the request of the Member.

## <u>హైదరాబాద్ చుట్టుప్రక్కల గల రసాయన పరిశ్రమలు కలిగిస్తున్న వాయుకాలుష్యం</u>

ప్రశ్న నెం. 5966 (48)
శ్రీ రెడ్డివారి రెడ్డప్ప రెడ్డి, ఎం.ఎల్.సి

గౌరవనీయులైన పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు ఈ దయచేసి ఈ క్రింది సమాధానం తెలియజేస్తారా :

ఎ) హైదరాబాదు చుట్టప్రక్కల వున్న రసాయన పరిశ్రమలు ఉదయం వేళలలో హానికారక వాయువులను విడుదల చేస్తున్న ఫలితంగా తీవ్ర వాయు కాలుష్యం ఏర్పడుతున్నదన్న విషయం వాస్తవమేనా.

బి) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి ?

## సమాధానం

## గౌరవనీయులైన పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ శత్రుచర్ల విజయరామరాజు)

ఎ) లేదండీ.

ఏమైనప్పటికీ, హైదరాబాదు నగరం చుట్టప్రక్కల వున్న కొన్ని ఫార్మా పరిశ్రమలు విడుదల చేసిన మెర్కాప్టన్స్, డైమిథైల్ సల్ఫైడ్ వంటి రసాయన సమ్మేళన వాసనల వల్ల అప్పుడప్పుడు ముఖ్యంగా ఉదయం వేళలలో ఈ వాసన సమస్య గురించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదులు అందుతున్నాయి. అయితే, ఈ వాసన గల వాయువుల సమ్మేళనల గాఢత నిర్దేశిత ప్రమాణాల లోపలే ఉంటుందని గమనించడమయింది.

బి) సమస్యను సవివరంగా గుర్తించడానికి వీలుగా, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి 2011, ఫిబ్రవరి, మార్చి నెలలలో ఒక అధ్యయనాన్ని నిర్వహించింది. వాయు కాలుష్య నియంత్రణ పరికరాలు తాత్కాలికంగా పని చేయనపుడు ముఖ్యంగా విద్యుత్ ట్రిప్పింగ్స్, యాంత్రిక వైఫల్యాలు వున్న సమయంలో కొన్ని పరిశ్రమలు ఈ రసాయన వాయువులను విడుదల చేశాయి. ఉపేక్షించే పరిశ్రమలను గుర్తించి, వాటిపై చర్య తీసుకోవడానికిగాను సమస్యాత్మక పరిశ్రమలను నిశితంగా పర్యవేక్షించడానికి మెదక్, రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాలకు మండలి మూడు టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేసింది. ఈ టాస్క్‌ఫోర్స్‌లు మాత్రమే కాకుండా, వాయు కాలుష్య కారకాలను విడుదల చేస్తూ నిర్లక్ష్య వహించే ఏవేని పరిశ్రమలను గుర్తించడానికీ, బహిరంగ ప్రదేశాలలో పారిశ్రామిక వ్యర్థ పదార్థాల అక్రమ నిల్వను

పరిశీలించడానికీ, ప్రజల నుండి అందిన ఫిర్యాదులను పరిష్కరించడానికి మండలి రెండు రాత్రి నిఘా బృందాలను కూడా ఏర్పాటు చేసింది.

అమలులో భాగంగా, మండలి 2011, ఏప్రిల్ నుండి 2012, జనవరి వరకు హైదరాబాదు నగరం చుట్టుప్రక్కల నిర్లక్ష్యం వహించే 93 పరిశ్రమలపై చర్య తీసుకోవడం జరిగింది.

శ్రీ రెడ్డివారి రెడ్డప్ప రెడ్డి ః ఈ హార్మ్‌ఫుల్ గ్యాసెస్ రాత్రి అందరూ నిద్రపోయిన తరువాత పరిశ్రమలు వదలడం, ముఖ్యంగా న్యూట్రలైజ్ చేసే ఎక్విప్‌మెంట్ ఖరీదైనవి అవడం వల్ల ఈ గ్యాస్ విడుదల చేసే పరిశ్రమలు వాటిని పెట్టడం లేదు. ఇది అందరికీ కూడా ప్రాణానికి హానికరమైంది. పరిశ్రమలు ఈ ఎక్విప్‌మెంట్‌ను ప్రాపర్‌గా పెట్టారా, అవి పనిచేస్తున్నాయా, లేదా అనేది రెగ్యులర్‌గా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చెక్ చేస్తున్నారా? చర్యలు తీసుకుంటున్నారా ?

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు ( పాతపట్నం ) ః సార్, గౌరవ సభ్యులు అడిగినదానికి నా తాలూకు సమాధానంలోనే చదివి చెప్పడం జరిగింది. ఈ గ్యాస్ విడుదల ఎక్కడ జరుగుతుందో అక్కడ తనిఖీ చేయడానికి మెదక్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలలో రెండు టాస్క్ ఫోర్స్‌లు పనిచేస్తున్నాయి. రాత్రిపూట నిఘా వ్యవస్థను కూడా ఏర్పాటు చేశాము. హానికారక వాయువులను విడుదల చేసే 93 పరిశ్రమలను కూడా స్టాప్ చేయడం కూడా జరిగింది. విష వాయువులు ప్రాణహాని అని సభ్యులు చెప్పారు. కానీ దీనివల్ల చెడువాసన వస్తుంది తప్ప అవి ప్రాణానికి హాని కలుగచేయవు. ఉదాహరణకు హైడ్రోజన్ సల్ఫైడ్ ఒక క్యూబిక్ మీటర్లలో 300 టన్ మిల్లీ గ్రాముల వరకు ఉండవచ్చు. అయితే 62.92 నుండి 70.12 దాకానే ఉంది. అలాగే మెథైల్ మెర్కాప్టన్స్ అనేది 20 మిల్లీ గ్రాములు ఉండవచ్చు. కానీ 2, 2.4, 3.1 మ్యాగ్జిమం 8, 8.9 దాకానే ఉంది. ఇవి వాసన వేస్తుంది తప్పించి ప్రాణానికి హాని కలిగించదు.

SRI SYED ALTAF HYDER RAZVI: Sir, through you, I would like to ask the Hon'ble Minister, Hyderabad has been known for its lakes, which are in and around the town. My question is, now it is over 15 to 20 years that lot of pollution has dried up the lakes in and around the town. There are lot of lakes, kuntas, talabs, which may be more than hundred in numbers. I want to know through you Sir, what precautions and measures are being taken to take care of this and the action against the people, who are polluting these lakes?

SRI S. VIJAYARAMA RAJU: Sir, the Hon'ble Member Sri Reddappa Reddy has put the question regarding air-pollution. Anyway, as regards your query, I want to inform that we are taking all the care and preventive measures. We have shifted about 150 Chemical Industries and in future also, we are not going to give any permission for setting up the new Industry.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ( వరంగల్, ఖమ్మం, నల్గొండ ) : 93 పరిశ్రమల మీద చర్యలు తీసుకున్నామన్నారు. రాత్రి నిఘా దళాలను కూడా ఏర్పాటు చేశారన్నారు. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి చుట్టు ప్రక్కల చూస్తే ట్యానింగ్ ఇండస్ట్రీస్ క్లీన్ చేసే వ్యర్థ పదార్థాలను ఫ్రెష్ వాటర్‌లోకి రిలీజ్ చేయడంవల్ల పొల్యూషన్‌కు కారణమవుతోంది. మంచినీరు త్రాగేదానికి కూడా మా నల్గొండ చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఇబ్బందిగా ఉంది. ముఖ్యంగా చౌటుప్పల్ ప్రాంతంలోని ఫార్మస్యూటికల్ పరిశ్రమలు దాదాపుగా ముప్పై, నలభై రోజుల నుండి టెంట్‌లు వేసుకుని ధర్నా చేస్తున్నారు. రాత్రి నిఘా ఎందుకు పగలు పంపించండి. అప్పుడు అక్కడ జరిగే పొల్యూషన్ ఏమిటో తెలుస్తుంది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు కేవలం మీకు నివేదికలు పంపిస్తున్నారు తప్ప యాక్షన్ తీసుకోవడం లేదు. You please ask your people to re-check the whole issue and give the factual things.

శ్రీ చేరుపల్లి సీతారాములు : సార్, పొల్యూషన్ బోర్డు అధికారులు అసలు జిల్లాలలో ఉన్నారా? ఉంటే వాళ్ళ పని ఎట్లా ఉంది. మేము అధికారుల దగ్గరకు వెళితే మనుష్యులు, తగిన వాహనాలు, వసతులు లేవు అని అంటున్నారు. వాళ్ళకు వసతులు ఇచ్చి రెగ్యులర్‌గా తనిఖీ చేసే అవకాశం ఏమైనా ఉన్నదా? రాత్రి పూటే కాదు ఎప్పుడూ విష వాయువులు వస్తున్నాయి. చాలా తీవ్రమైన పరిస్థితులు ఉన్నాయి. మా నల్గొండ జిల్లాలో కూడా అదే పరిస్థితి. ఒక్క జిల్లాలోనే కాదు ఎక్కడ పరిశ్రమలు ఉంటే అక్కడ తీవ్రమైన ఇబ్బందులు కలుగుతున్నాయి. నియంత్రించగలిగిన యంత్రాంగం పర్‌ఫెక్ట్‌గా ఉండాలి.

మ. 12.00

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ( అసెంబ్లీ ) : అధ్యక్షా, నేను 32 సంవత్సరాలు కెమికల్ పరిశ్రమలోనూ, ఫార్మా పరిశ్రమలోనూ పనిచేశాను. నా సబ్మిషన్ ఏమిటంటే, ఈ సబ్జక్టు గురించిన అవగాహనలోనే లోపం ఉన్నది. ఫార్మా ఇండస్ట్రీస్‌లో గ్యాసెస్ రావు. కెమికల్ ఇండస్ట్రీస్‌లో మాత్రమే గ్యాసెస్ వస్తాయి. కెమికల్ ఫ్యాక్టరీలో కెమికల్ కాంపౌండ్స్ రియాక్షన్స్ జరిగేటప్పుడు సల్ఫర్ గానీ, ఇంకేదైనా Volatile Products అన్నీ కూడా వాతావరణంలో కలవడం inevitable సార్. దానిని దాచి పెట్టి, రాత్రి వదలడానికి, పగలు వదలడానికి కుదరదు సార్. When reactors are under process the vent has to be opened and gas has to be released. ఆ పరిస్థితులలో ఇండస్ట్రీస్ పెట్టిన తరువాత నివాస ప్రాంతాలు వచ్చేది ఒకటైతే, నివాస ప్రాంతాల దగ్గర లైసెన్స్ తీసుకుని పెట్టి, దొంగచాటుగా ప్రొడక్షన్ చేసే పరిశ్రమలు నడుస్తున్న పరిస్థితులలో స్థానిక కమిటీలను ఏర్పాటు చేసి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, మిగతా పరిశ్రమలకు సంబంధించిన వారితో కాకుండా, లోకల్ కమిటీలను, అక్కడ పనిచేస్తున్న సర్పంచులను, జెడ్‌పిటీసీలు మొదలైన వారిని అకౌంటబుల్‌గా చేసి పీపుల్ కమిటీలను ఏర్పాటు చేసినప్పుడు మాత్రమే దీనిని నియంత్రించడానికి అవకాశం ఉంటుంది. రెండవ పాయింట్ కెమికల్ ఇండస్ట్రీలనన్నింటిని జనావాసాలకు దూరంగా ప్రత్యేకించినటువంటి ఎఫ్లుయంట్ ట్రీట్‌మెంట్

ప్లాంట్లను పెట్టి, రిలీజ్ చేసి, చెరువులలో మొదలైన వాటిలో కలపకుండా ఉండడానికి entire South East Asian Countries గానీ, అభివృద్ధి చెందిన దేశాలలో అయితే కెమికల్ ఇండస్ట్రీస్‌కు అసలు అనుమతి లేదు. ఇటువంటి మౌలికమైన నిర్ణయాలు తీసుకోకుండా, ఈ పొల్యూషన్, గ్యాల్ రిలీజ్ మొదలైనటువంటి వి సాధ్యం కాదు.

శ్రీ వి. భూపాల్ రెడ్డి ( స్థానిక సంస్థలు ) ః అధ్యక్షా, గతంలో పిటీషన్ కమిటీ ద్వారా మేము పాశమైలారంలో కొన్ని పరిశ్రమలను విజిట్ చేయడానికి వెళ్ళాము. ఆ తరువాత కొన్ని కంపెనీలకు నోటీసులు కూడా ఇవ్వడం జరిగింది. తద్వారా కొన్ని జవాబులు తెప్పించుకోవడమే కాకుండా, అందులో కొన్ని పరిశ్రమలను సరిచేయడం జరిగింది. మిగతా కొన్ని కంపెనీలను ఇన్‌స్పెక్షన్ చేసిన తరువాత వాటికి సంబంధించిన రిపోర్టులు మాకు ఇంతవరకూ అందలేదు. కానీ ఇప్పుడు అదే పాశమైలారంలో మళ్ళీ ఆ కంపెనీల నుంచి పొల్యూషన్ బాగా బయటకు వస్తున్నదనే మాట ప్రజల ద్వారా మేము తెలుసుకోవడం జరిగింది. కాబట్టి, వాటికి సంబంధించిన రిపోర్టులు మాకు కూడా ఇస్తే బాగుంటుందని, అలాగే ఈ పరిశ్రమలను మరొకసారి విజిట్ చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

సింగం బసవ పున్నయ్య ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, పొల్యూషన్‌కు సంబంధించి క్యాపిటల్ కూడా ఒక కారణం అయ్యింది కనుక ఈ క్యాపిటల్‌ను విజయవాడకు మార్చడానికి ఏమైనా అవకాశం ఉందేమో చూడండి...

శ్రీ బలసాని లక్ష్మీ నారాయణ ( అసెంబ్లీ ) ః అసలే వివాదాలుగా ఉంది, మళ్ళీ క్రొత్త వివాదం ఎందుకు స్వామీ...

(సభలో సభ్యుల నవ్వులు)

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు ః అధ్యక్షా, అనేకమంది గౌరవ సభ్యులు సప్లిమెంటరీలను వేయడం జరిగింది. హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మరియు మున్సిపాలిటీ వారు లేక్ వాటర్ పొల్యూషన్‌కు సంబంధించిన మానిటరింగ్ చేస్తారు. తరువాత 111 జీ.వో. క్రింద హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ క్రింద ఏవైతే పరిశ్రమలు ఉన్నాయో, వాటన్నింటిని బ్యాన్ చేయడం జరిగింది. హైదరాబాద్‌లో ట్యానింగ్ ఇండస్ట్రీలు అసలు లేవు.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః నేను నల్గొండలో అన్నాను...

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు : వరంగల్, నల్గొండలలో ట్యానింగ్ ఇండస్ట్రీలను ఆల్‌రెడీ క్లోజ్ చేసేశారు. ఎక్కడైనా ఉంటే చెప్పండి. ఇప్పుడు ఈ పరిశ్రమలలో ఎయిర్ పొల్యూషన్‌ను తగ్గించడానికి Monitoring of the Pollution Control Board దాదాపు రూ.150 కోట్లు ఉన్న ఎక్విప్‌మెంట్‌ను గత సంవత్సరంన్నర నుంచి పెట్టడం జరిగింది. ముఖ్యంగా స్క్రబ్బర్స్ మొదలైనవి పరిశ్రమలలో పెట్టడం జరిగింది. సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములు ఆయన వివిధ ప్రాంతాలకు చెకింగ్‌కు వెళ్ళానని అక్కడ ఎవరూ లేరని చెప్పారు. రాష్ట్రంలో 19 రీజనల్ ఆఫీసులు, 5 జోనల్ ఆఫీసులు ఉన్నాయి. వారు తనిఖీకి వెళ్ళినప్పుడు అధికారులు చెకింగ్‌కు వెళ్ళడంతో బహుశా అక్కడ అధికారులు ఉండకపోవచ్చు. ప్రతి జిల్లాలో ఎక్సెప్ట్ శ్రీకాకుళం, అనంతపురములలో.....

శ్రీ చేరుపల్లి సీతారాములు : ఎప్పుడు తనిఖీకి వెడతారో కానీ ఒక్కరూ పనిచేయరు. బహుశా వాళ్ళు వసూళ్ళకు వెడతారేమో...

(సభ్యుల నవ్వులు)

మిస్టర్ ఛైర్మన్ : సీతారాములు...

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు : ప్రతి జిల్లాకు టాస్క్ ఫోర్స్, కమిటీ పబ్లిక్ గ్రీవెన్సెస్, తరువాత కంప్లైంట్ సెల్స్ కూడా ఉన్నాయి, వారు ఇవన్నీ చూస్తారు. జీవో.నెం.111 ప్రకారం హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ పరిధిలో ఉన్నటువంటి సుమారు 170 పరిశ్రమలను మేము వేరే ప్రాంతాలకు షిఫ్ట్ చేయడం జరిగింది. అలాగే మిగిలిన పరిశ్రమలకు మేము ఎక్స్‌పాన్షన్ ఇవ్వడం లేదు. ప్రత్యేకించి మెదక్, హైదరాబాదు, రంగారెడ్డి ఈ మూడు జిల్లాలలో క్రొత్తగా పెట్టే పరిశ్రమలకు మేము పర్మిషన్లు ఇవ్వడం లేదు. అంతేగాకుండా, ఆయా పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్డు అవతలకు షిఫ్ట్ చేయడానికి సంబంధిత పరిశ్రమల యజమానులతో మాటలు జరుగుతున్నాయి.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : చౌటుప్పల్ ప్రాంతంలోని ఫార్మాస్యూటికల్ కంపెనీలలో పొల్యూషన్‌కు వ్యతిరేకంగా గత మూడు, నాలుగు నెలల నుంచి కరపత్రాలను ముద్రించి ధర్నాలు చేస్తున్నారు. ఈ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా?

MR.CHAIRMAN: Now, Question Hour is over.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, మంత్రిగారిని సమాధానం చెప్పనివ్వండి. ఆయన సమాధానం చెప్పడానికి రెడీ అయ్యారు...

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు ః సార్, నాకు అనుమతి ఇవ్వలేదు...

MR.CHAIRMAN: LCQ No’s. 6186 (49) and 6251 (50) are postponed at the request of the Hon’ble Ministers. Both the Ministers have given letters for postponing.

Now, we will take Presentation of petitions and later on Discussion on Governors Address.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః టీ బ్రేక్ తరువాత...

MR.CHAIRMAN: House agreed to have discussion on Governors Address. Now, tea break for ten minutes. After tea break, First we will take up presentation of petitions and then Discussion on Governors Address.

(Then the House adjourned at 12.08 p.m., for ten minutes tea break)

*మ.12.30*

**(AFTER TEA BREAK THE HOUSE REASSEMBLED AT 12.37 P.M.)**
**(HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

MR CHAIRMAN: Now, Special Mention by Mr. Kapilavai Dileep Kumar

## స్పెషల్ మెన్షన్

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా! మన రాష్ట్రంలో, ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలోని ఆటో డ్రైవర్లు most of them are Graduates and Post-Graduates. They are being repeatedly harassed by the Transport Officials, Police Officials as well as the Municipal Officials. ఇందులో మూడు శాఖలకు సంబంధించినటువంటి వారు ఉన్నారు కాబట్టి మీ ద్వారా నేను ముఖ్యమంత్రి గారికి ఒక రిక్వస్ట్ పంపాను. ముఖ్యమంత్రిగారు రిప్రజెంటేషన్ పరిశీలించి, ఒక హైలెవల్ కమిటీ ఏర్పాటు చేసి వారి సమస్యను డిస్కస్ చేస్తే వారికి కొంత రిలీఫ్ ఉంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా! ఒక పిటీషన్ ఉంది.

MR CHAIRMAN: Mr. Seetha Ramulu, you want to take the House out of the way. అడ్జర్న్‌మెంట్ మోషన్ అయిపోయింది అంటే, హౌస్‌ను ఇన్సిస్ట్ చేస్తారు. శర్మ గారు, చంద్రశేఖర్ గారు చెపితే కూర్చున్నారు. You don't insist the Chair like this. It is very bad on your part.

Still I have allowed you. పొద్దున్న అడ్జర్న్‌మెంట్ మోషన్ అయిపోయింది. మళ్ళీ ఏమిటిది. మిస్‌యూజ్ చేస్తారు. అడ్జర్న్‌మెంట్ మోషన్ అంత అర్జంటా.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అవసరం ఉంది కాబట్టి అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్: ఏమిటి ఏమవసరం. ఎప్పుడో పాతది తీసుకొచ్చారు. నేనెందుకు చెపుతున్నానంటే in between we have to discuss like this. Third time when I said, then you have to agree with me.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అంటే ఇస్యూ ప్రాధాన్యత ఉన్నది సార్.

మిస్టర్ ఛైర్మన్: ఏమి ఇస్యూ. ఈ రోజు వచ్చిందా.

శ్రీ చేరుపల్లి సీతారాములు: నిన్న వచ్చింది సార్.

మిస్టర్ ఛైర్మన్: నిన్న రైజ్ చేసే ఉంటారు కదా.

శ్రీ చేరుపల్లి సీతారాములు: నిన్న చలో అసెంబ్లీ మీద సార్ . . . .

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్: అధ్యక్షా! స్పెషల్ మెన్షన్లకు సంబంధించి మాకు రిప్లై రావడం లేదు. ఎంతో కష్టంగా మీరు మాకు అనుమతి ఇస్తే ప్రస్తావించిన దానికి రిప్లై రాకపోతే ఇచ్చి ప్రయోజనం ఏముంది. Kindly, give the directions to the Government.

MR CHAIRMAN: Now, presentation of Petition.

12.40pm

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మన రాష్ట్రంలో రజకులు ఇస్త్రీ పెట్టెమీద ఆధారపడి సుమారు పది లక్షలమంది బ్రతుకుతున్నారు, అయితే వారికి కావలసింది బొగ్గు, ఆ బొగ్గు రెండు నుండి మూడు బస్తాలు నిలువ ఉంచుకోడానికి చట్టపరంగా అనుమతి లేదని ఫారెస్ట్ డిపార్ట్‌మెంటు వాళ్లు ఇబ్బంది పెడుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వానికి ఒక మెమోరాండం సమర్పించాం. దానిమీద బి.సి. వెల్ఫేర్ ప్రిన్స్‌పాల్ సెక్రటరీ గారు రజకుల గురించి ఒక్కొక్క ఇస్త్రీ పెట్టె ఉన్నవారికి రెండు నుండి

మూడు బస్తాల బొగ్గు నిలువ ఉంచుకోవడానికి అవకాశం ఇవ్వండని ఫారెస్టు డిపార్ట్‌మెంటు వారికి ఈ మధ్యే ఒక లేఖ వ్రాయడం జరిగింది. కాని అది అమలు జరగడం లేదు. బి.సి. వెల్ఫేర్ సెక్రెటరీ మరియు ఫారెస్ట్ డిపార్ట్‌మెంటు సెక్రెటరీ కలిసి కూర్చోవడంతోపాటు ప్రభుత్వమే సానుకూలంగా స్పందించి ఒక్కొక్క ఇస్త్రీ పెట్టె ఉన్న రజకులకు రెండు నుండి మూడు బస్తాల బొగ్గు నిలువ ఉంచుకోవడానికి అవకాశం ఉండేలా పర్మిషన్ ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలని, ఒక విధానపరమైనటువంటి నిర్ణయం తీసుకోవాలని ఇచ్చినటువంటి వారి (రజకుల) లేఖ తమరి ద్వారా ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుంది.

MR. CHAIRMAN: Now, petition by Sri G. Thippe Swamy.

శ్రీ జి. తిప్పె స్వామి ( అసెంబ్లీ ) ః రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బి.సి. హాస్టల్స్‌లో ఉన్న విద్యార్థులకు మధ్యహ్న భోజనం పెట్టడం ఎందుకంటే హైస్కూళ్లలో మధ్యాహ్న భోజనం పెడుతున్నాము కాబట్టి హాస్టల్స్‌ల లో ఉన్న విద్యార్థులకు పెడుతలేము అంటున్నారు. అదనంగా కాకుండా ఎవరైతే హాస్టల్‌లో ఉండరో వారికి హాస్టల్స్‌లలోనే మధ్యాహ్న భోజన వసతి కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. హాస్టల్స్ లలో చదువుకొనే విద్యార్థులకు స్టైఫండ్ కూడా చాలా తక్కువగా ఉన్నది కాబట్టి, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిన దాని దృష్ట్యా వారికి స్టైఫండ్ కూడా బాగా పెంచాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బి. లక్ష్మీనారాయణ ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, అవకాశం ఇచ్చారు కాబట్టి, చెబుతాను, ఇప్పుడు ' ఎ ' గ్రూపు మరియు ' బి ' గ్రూపు అని మొత్తం నలుభై మందిలో, ఇరవై మంది మంత్రులు ఇక్కడ ఉండాలి. కాని మొదట ఒక్కరే ఉండి, ఇప్పుడిప్పుడే మొత్తం ఐదుగురు అయ్యారు, కనీసం ఇరవై మందికి పదిహేను మందైనా ఉండాలి, ఇది పెద్దల సభ అంటారు దానిని గౌరవంగా నడపాలి, సభను మరీ తీసేసినట్లు ఎందుకు నడపాలి? దీనిమీద మీరు చర్యలు తీసుకోవాలి.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, దీని విషయం ప్రతీసారి చర్చకు వస్తుంది, ఛానల్స్ గాని, పత్రికలు గాని ఈ సభకు విలువనే ఇవ్వడం లేదు.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, కంట్రాక్టు లెక్చరర్స్‌ను ఇబ్బంది పెట్టకుండా, కళాశాలలు ఓపెన్ కాగానే వారికి పోస్టింగు ఇవ్వాలని పిటీషన్స్ కమిటీ నిర్ణయించిన మీదట అధికారులు ఒక మెమో ఇచ్చారు, ఆ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ జాని గారి అధ్యక్షతన ఆదేశాలు ఇవ్వడం జరిగింది అయినా మళ్లీ సంవత్సరం అంతే, మనం చేసినటువంటి పిటీషన్ కమిటీ నిర్ణయాలకు ఏమైనా విలువ ఉందా? కంట్రాక్టు లెక్చరర్స్‌ని నియమించాలని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః  అధ్యక్షా, సంవత్సర ఒన్నర ముందు పిటిషన్ కమిటీకి ఇచ్చినటువంటి  Breach of Privilege మీరు ఒప్పుకున్నాక కూడా ఇంతవరకు దానిమీద చర్య లేకపోతే ఎలా సార్, మీరు దయచేసి ఒక్కసారి ఆ ఫైలును కాల్‌ఫర్ చేయండి.

MR. CHAIRMAN: Now, discussion on Motion of thanks to the Governor's address.  Sri T. Bhanu Prasad Rao Garu, please continue.

శ్రీ డి. భానుప్రసాద రావు ( స్థానిక సంస్థలు ) ః అధ్యక్షా, గౌరవనీయులైన మన రాష్ట్ర గవర్నర్ శ్రీ ఇ.యస్.యల్. నరసింహన్‌గారు ఈ నెల 13వ తేదీన ఈ రాష్ట్రానికి సంబంధించిన ఎగువ సభ, దిగువ సభలను ఉద్దేశించి సుదీర్ఘమైన స్పష్టమైన ప్రసంగాన్ని చేశారు.  వారికి ఈ సభ తరపున హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.  గడిచిన సంవత్సర కాలంగా ఈ రాష్ట్రం ఏ విధంగా పురోగతిని సాధించింది అనేటువంటి విషయాన్ని గవర్నరుగారి ప్రసంగంలో స్పష్టంగా చెప్పడం జరిగింది. గత సంవత్సర కాలంగా ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డిగారి నేతృత్వంలోని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలు, రైతులు, మహిళలు, యువత, యస్.సి., యస్.టి., బి.సి., మైనారిటీల సంక్షేమం కొరకు ఎన్నో వినూత్నమైన, విప్లవాత్మకమైన పథకాలు ప్రవేశపెట్టడం జరిగింది.  ప్రతిక్షణం సమగ్రంగా, వేగవంతంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో సమర్థవంతమైన, నీతివంతమైన పాలనను పారదర్శకంగా జవాబుదారీతనంతో అందించాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం కృషిచేస్తూనే ఉంది.  ఈ సంవత్సర కాలంలో శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డిగారి నేతృత్వంలోని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టం జరిగింది.  రాష్ట్రంలో నిరుపేదలందరికీ కడుపు నిండా భోజనం పెట్టాలనే లక్ష్యంతో, దాదాపు ఏడున్నర కోట్ల మందికి ప్రయోజనం చేకూర్చే విధంగా రూపాయికి కిలో బియ్యం పథకం రూపొందించడం జరిగింది. ఈ పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం రూ.2600ల కోట్లు ఖర్చుపెడుతోంది.       దీనిని రాష్ట్ర చరిత్రలో ఒక కీలక అంశంగా గుర్తించవలసిన ఆవశ్యకత ఉంది.  మహిళలకు సంబంధించి, శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డిగారి నేతృత్వంలోని ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నది.  మహిళలు తమ కాళ్లపై తాము నిలబడాలనే లక్ష్యంతో వాళ్లలో ఆత్మ విశ్వాసాన్ని నింపే విధంగా ఎన్నో కార్యక్రమాలను చేపడుతుంది.  గత సంవత్సర కాలంగా చూసినట్లయితే IKP తరపునుండి మహిళలు రూ. 1000కోట్లతో 24 లక్షల టన్నుల ధాన్యాన్ని ఈ రాష్ట్రంలో  కొనుగోలు చేశారు.  ఈ విషయం దేశంలోని మహిళలందరికి స్ఫూర్తిదాయకం.  ఇదే స్ఫూర్తితో IKP మహిళలకు సంబంధించి 1000 ధాన్యాగారాలను దాదాపు 25 లక్షల టన్నుల ధాన్యాన్ని మనము నిల్వ ఉంచే విధంగా IKP మహిళల ఆధ్వర్యంలో నిర్మించే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేయడం అన్ని వర్గాలు అభినందించే అంశం.

రైతు మహిళా సదస్సుల సందర్భంగా 84 లక్షల మంది మహిళలకు 1,745 కోట్ల రూపాయలను ఈ ప్రభుత్వం అందించడం జరిగింది. దేశ వ్యాప్తంగా లింకేజ్‌ల ద్వారా రూ.22 వేల కోట్లు ఋణాలుగా అందించారు. గత సంవత్సరంలో చారిత్రాత్మకంగా ఒక్క మన రాష్ట్రంలోనే రూ.10000ల కోట్ల ఋణాలు ఇవ్వడం జరిగింది. ఎటువంటి గ్యారంటీ లేనటువంటి ఈ ఋణాలను 1997 నుంచి 98% రీపేమెంటు జరుగుచున్నది కాబట్టి ఈ రూ.10000ల కోట్ల ఋణా లను మన రాష్ట్రంలోని మహిళలు పొందగలిగారు. బ్యాంకు లోన్స్ తీసుకున్న తరువాత కూడా మళ్లీ వాళ్లకు చిన్న చిన్న అవసరాలు ఉంటాయి కాబట్టి, ఆ అవసరాలను తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.1054 కోట్ల బడ్జెట్‌తో "స్త్రీ నిధి" అనే ఒక పథకాన్ని తీసుకురావడం జరిగింది. బ్యాంకు లోను పొందిన తరువాత మహిళలు వారి చిన్న చిన్న అవసరాల కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించకుండా ఈ పథకం పూర్తి స్థాయిలో ఉపయోగపడుతుంది. మహిళల సాధికారతకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. అదే విధంగా మండల స్థాయిలో మహిళా సమావేశాలు నిర్వహించుకోవడానికి 1194 మండలాలలో, ప్రతి మండలంలో 25 లక్షల రూపాయల బడ్జెట్‌తో మహిళలకు ఒక " స్త్రీ శక్తి" భవనాన్ని నిర్మించడం జరుగుతుంది.

12.50p.m.

శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ః వేడిగా లేదు ప్రసంగం ..

శ్రీ టి. భానుప్రసాదరావుః మీకు వేడి పుట్టించాలంటే పుట్టిస్తాను. మీమీద దాడి మొదలుపెట్టి వేడి సృష్టించాలంటే సృష్టిస్తాను. కానీ గత సంవత్సర కాలంగా మేము అమలు చేస్తున్న పథకాల గురించి చెప్పడానికే మాకు టైము సరిపోవడం లేదు, ఇక మీగురించి చెప్పడానికి ఎక్కడ టైముందని దాని విషయంలోకి వెళ్లడం లేదు. నేను optimistic person ని. నేను వీలైనంత వరకు మీమీద దాడి చేయకుండానే నా ప్రసంగాన్ని కొనసాగించడానికి ప్రయత్నం చేస్తాను. లేకపోతే మీ ప్రజా కంటక విధానాలగురించి చెప్పమంటే దాని గురించి కూడా చెప్పగలను. 1.39కోట్ల మంది మహిళలు తీసుకున్న రూ.10వేల కోట్ల రుణాలపై రూ.5లక్షల వరకు వడ్డీ లేని రుణాలను ఇస్తూ జనవరి ఫస్ట్ నుంచి అమలవు తున్న పథకం అద్భుతంగా వుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈరోజు మన రాష్ట్రంలో కోటి మంది మహిళలు మహిళా సంఘాలలో సభ్యులుగా వున్నారు. 38లక్షల మంది సభ్యులకు వడ్డీ క్రింద ఈరోజు రూ. 106కోట్లు చెల్లించడం జరిగింది. నేను, రాజేంద్రప్రసాద్ గారు అప్పుడప్పుడు డిస్కస్ చేసుకుంటు న్నపుడు నేను వీటి గురించి చెబుతుంటే, ఈవిధంగా ప్రభుత్వం ఎన్ని కోట్లు ఖర్చు చేస్తోందో చెబితే, ఈ వాస్తవాలు ఎక్కడ పత్రికలలో వస్తాయోనని, – లేదు లేదంటూ ఊరకే దబాయించడానికి ప్రయత్నం చేస్తుంటారు. ఇక్కడ వాస్తవమైన ఫిగర్స్ చెబుతుంటే అది వారికి జీర్ణించుకోలేని పరిస్థితిగా కనబడు తోంది.

అధ్యక్షా, అభయ హస్తం పథకం క్రింద 4.15లక్షల మంది వృద్ధులైన మహిళలకు రూ.178కోట్లు చెల్లించడం జరిగింది. ఇలా చెప్పుకుంటే పోతే, కిరణ్‌కుమార్ రెడ్డి నేతృత్వం వహిస్తున్నటువంటి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాభ్యున్నతి కోసం ఏ విధంగా కట్టుబడి వుందో, ఎన్ని రకాలైన చర్యలను మహిళాభ్యున్నతి కోసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతోందో స్పష్టంగా అర్థమవుతోంది.

వ్యవసాయానికి వచ్చినట్లయితే – భారత ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం జీవన నాడిగా వుంది. దాదాపు 58శాతం జనాభా జీవన భృతి కోసం ఈరోజు వ్యవసాయాన్ని ఆధారంగా చేసుకుని, అది వృత్తిలా గాకుండా అదొక జీవన విధానంగా పరిగణిస్తున్నారు. మన రాష్ట్రంలో వుండే పది కోట్ల మంది ప్రజల ఆహార అవసరాలను తీరుస్తూ , గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం అతి పెద్ద ఉపాధి కల్పనా రంగంగా వుంది. వ్యవసాయ రంగంలో ప్రస్తుత వార్షిక వృద్ధి రేటును గమనించినట్లయితే ఉత్పత్తి, సేవా రంగాలకు సంబంధించినటువంటి వృద్ధి రేటుకంటే తక్కువగా వుంది.

శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ః చాలా తక్కువగా వుంది.

శ్రీ టి. భానుప్రసాదరావుః కంపేరిజన్ స్టేటుమెంటు ఉంది, చెప్పమంటే చెబుతాను. అసలు వ్యవసాయమే దండగ అన్న మీరు ఈరోజు వ్యవసాయం గురించి ఎందుకు మాట్లాడుతారు? ఈరోజు గ్రామీణ యువత వ్యవసాయం పట్ల విముఖత చూపెడుతోంది. ఈ ఒరవడి ఇలాగే కొనసాగితే ఆర్థిక ప్రగతి కుంటుపడుతుందనే విషయాన్ని చెప్పదలుచుకున్నాను. రైతు స్వీయ అనుభవాలకు నూతన సేద్య విధానాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోకుండా, సాంకేతిక పరిజ్ఞానం తోడు కాకుండా రైతు నికర ఆదాయం పెరిగే అవకాశం లేదు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడానికి ఈ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది, చేపడుతూనే వుంది. నిన్న గాక మొన్న మనం ఈ సభలోనే లైసెన్స్డ్ ఫార్మర్స్‌కు సంబంధించిన చట్టాన్ని తీసుకొచ్చాం, కౌలుదారులకు హక్కులు కల్పించే ప్రయత్నం చేశాం . ఆ చట్టం ద్వారా దాదాపుగా ఆరు లక్షల మంది రైతులు లబ్ధి పొందుతున్నారు. 2010 డిసెంబరులో సంభవించిన తుఫానుల వల్ల నష్టపోయిన రైతులకు రూ.1800కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీగా ఇవ్వడం జరిగింది. 680 మండలాలలో రూ.351కోట్ల వడ్డీ రాయితీ చెల్లించడం జరిగింది. వెయ్యి కోట్ల రూపాయలతో 25లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్లను నిర్మించడానికి ప్రణాళికలు రూపొందించడం జరుగుతోంది. రైతులకు సంబంధించి గత ఏడు సంవత్సరాల నుంచి ఏదైతే కొనసాగుతోందో దాన్నే కొనసాగిస్తూ, దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారి నేతృత్వంలో పని చేసే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మరొక నూతన పథకాన్ని రైతుల శ్రేయస్సు కోసం అమలు చేస్తోంది. లక్ష రూపాయల వరకు ఎటువంటి వడ్డీ లేకుండా, జీరో వడ్డీ రేటుతో రైతులకు రుణాలు అందించే పథకాన్ని దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగింది. కేవలం లక్ష రూపాయల వరకు ఇంట్రెస్ట్ ఫ్రీ లోను మాత్రమే గాకుండా, ఒక వేళ రైతులు మూడు లక్షల

రూపాయల వరకు లోను తీసుకుంటే – లక్ష రూపాయల వరకు ఇంట్రెస్ట్ ఫ్రీ ఇవ్వగా మిగిలిన రెండు లక్షల రూపాయలకు పావలా వడ్డీ వర్తించే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం మూలంగా రానున్న రోజుల్లో రాష్ట్రంలో 95 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరే అవకాశం వుంది. ఈ విధంగా రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఈ విధమైన పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ స్కీము క్రింద రూ.650కోట్లు ఖర్చు పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. వ్యవసాయం పట్ల, రైతు శ్రేయస్సు పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత ఫోకస్ వుందో, ఎంత చిత్తశుద్ధి వుందో ఈ పథకం ద్వారా మనకు అర్ధమవుతోందని తెలియజేస్తు న్నాను.

ఇక విద్యుత్ విషయానికి వస్తే – మన రాష్ట్రంలో 1983 వ సంవత్సరం వరకు వరుసగా కాంగ్రెస్ పార్టీనే అధికారంలో వుంది. విద్యుత్ విషయంలో 1983 వరకు, అంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేంత వరకు, ఈ రాష్ట్రం విద్యుత్ విషయంలో సర్‌ప్లస్‌లో వుంది. సర్‌ప్లస్‌లో ఉండడమే గాకుండా మన చుట్టు ప్రక్కల వున్న ఐదారు రాష్ట్రాలకు విద్యుత్‌ను సప్లై చేసే పరిస్థితి వుండేది. తెలుగుదేశం పార్టీ 1983 లో అధికారంలోకి వచ్చింది, వారికి దీర్ఘకాలిక ప్రణాళికలు లేకపోవడం వల్ల మనం ఏ రకమైన పరిస్థితులను ఎదుర్కొన్నామో అందరికీ తెలిసిందే. అయితే 1983 లో యన్‌టిఆర్ గారు అధికారంలోకి వచ్చిన తర్వాత కొంత కాలం పాటు జెన్కో కొన్ని ప్రాజెక్టులు చేపట్టిన మాట వాస్తవం . కానీ 1985లో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత, ఆయన 9సంవత్సరాల పాలనా కాలంలో ఒక్క మెగావాట్ విద్యుత్ కూడా ఈ రాష్ట్రంలో జెన్కో ఆధ్వర్యంలో ఉత్పత్తి జరగలేదు.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ః చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్న కాలంలో 5వేల మెగావాట్లు ఉత్పత్తి చేశాం . విషయాలు తెలియకపోతే తెలుసుకుని మాట్లాడండి.

శ్రీ టి. భానుప్రసాదరావుః మేము అంతకు ముందు ప్రారంభించిన శ్రీశైలం ప్రాజెక్టు, కొత్తగూడెం ప్రాజెక్టులు గాకుండా మీరు ఎక్కడ చేశారో చెప్పండి.

1.00pm

ఇక్కడ మేము అంకెలతో సహా పూర్తి వివరాలు చెప్పడం జరుగుతున్నది. వాస్తవాలు మాట్లాడుతున్నాము సార్. ఎక్కడెక్కడ ఎంతెంత వచ్చింది మొత్తం వివరాలు మా దగ్గర ఉన్నాయి. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ (పి.పి.ఏ)లకు పర్మిషన్ ఇచ్చింది చంద్రబాబునాయుడు గారు. ఆ విధానాన్ని తీసుకువచ్చింది చంద్రబాబునాయుడుగారు.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ ః ఒప్పందం చేసుకుంది ఏ ప్రభుత్వం? కోట్ల విజయభాస్కర రెడ్డిగారి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వమే పి.పి.ఏ ప్రాజెక్టులకు సంబంధించి ఒప్పందం కుదుర్చుకున్నది.

(అంతరాయం)

శ్రీ టి. భానుప్రసాదరావుః ఈ విషయం నేను ఎందుకు చెబుతున్నానంటే, ఈ రోజు ప్రజలందరికీ తెలియవలసిన అవసరమున్నది. ఎందుకంటే పొద్దున లేచినదగ్గరనుండీ రాష్ట్రంలో విద్యుత్తు కొరత ఉందనీ, విద్యుత్తు సంక్షోభం ఉందనీ ప్రతిపక్ష సభ్యులు చెబుతూనే ఉన్నారు. రాష్ట్రంలో ఇవాళ అనుకుని రేపు పొద్దున్నే విద్యుత్తుని ఉత్పత్తి చేయలేము. ఇదేమీ మెజీషియన్ దగ్గర ఉన్నటువంటి మంత్రదండమేమీ కాదు. లాంగ్‌టర్మ్ ప్లానింగ్ ఉంటే తప్ప విద్యుత్తును ఉత్పత్తి చేయడం సాధ్యం కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ప్రాజెక్టులు తప్ప మన రాష్ట్రంలో ఏ ఇతర ప్రభుత్వమూ కూడా కొత్తగా జెన్‌కో ఆధ్వర్యంలో ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించలేదని నేను ఘంటాపథంగా చెబుతున్నాను. ఆన్ ది రికార్డ్ చెబుతున్నాను సార్, ఇందులో ఎలాంటి సందేహం లేదు. ఈ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 6.75లక్షలమంది వ్యవసాయదారులకు విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. అదే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వ్యవసాయదారునికి కనెక్షన్లకోసం పక్కనే ఉన్న బషీర్‌బాగ్ ప్రాంతంలో స్ట్రైక్ చేస్తే వాళ్లకు తూటాలు దొరికాయి తప్ప కనెక్షన్లు దొరకలేదు. మరి ఈ రోజు వారు మా ప్రభుత్వంపై ఎన్ని నిందలు వేయాలో అన్ని నిందలు వేస్తున్నారు. 2003-04లో పర్ కాపిటా పవర్ కన్జమ్షన్ 560 యూనిట్లుగా ఉండేది. ఒక మనిషి 560 యూనిట్లు మాత్రమే వాడే రోజున దానిని సప్లై చేయలేక రైతులపై తూటాలు కాల్చేలా చేసిన ప్రభుత్వం అది. ప్రస్తుతం 952 యూనిట్ల పర్‌కాపిటా కన్జమ్షన్ ఉన్నది. గతంలో ఎటువంటి పవర్ ప్రాజెక్టులు మొదలు పెట్టకపోవడం వల్ల, ప్రస్తుతం పవర్ కన్జమ్షన్ పెరగడం వల్ల నేడు ఇటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయనేది వాస్తవం. అయితే, ప్రభుత్వం కూడా ఈ సందర్భంగా ఆలోచించవలసిన అవసరమున్నది. గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలను ఇప్పటి ప్రభుత్వం చేయకుండా జాగ్రత్త పడవలసిన అవసరమున్నది. ప్రతి మూడున్నర, నాలుగు సంవత్సరాలకు పవర్ యుటిలైజేషన్, పవర్ కన్జమ్షన్ రెట్టింపు అవుతున్నది. ఈ రోజు 952గా ఉన్న పర్ కాపిటా యూనిట్ రానున్న నాలుగు సంవత్సరాలలో 1800 యూనిట్లకు పెరిగే అవకాశం ఉన్నది. అంటే మనం ఇప్పుడు జనరేట్ చేస్తున్న విద్యుత్తును రెట్టింపు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. రేపు మనల్ని మరెవరూ విమర్శించకుండా 1983వ సంవత్సరం వరకూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి జాగ్రత్తలు తీసుకుందో ఇప్పుడు కూడా అటువంటి జాగ్రత్తలు తీసుకుంటూ విద్యుదుత్పత్తిని పెంచుకోవలసిన అవసరమున్నది. ఆ దిశగా ప్రభుత్వం నిర్మాణాత్మకమైన చర్యలు తీసుకోవలసిన అవసరమున్నది. కొత్తగూడెం తదితర ప్రాంతాలలో ఎక్కడైతే బొగ్గు ఉత్పత్తి అవుతున్నదో అక్కడ ప్రాజెక్టులను చేపట్టడం లేదు. వాటిని తక్షణమే చేపట్టి అమలు చేయవలవలసిందిగా నేను కోరుతున్నాను. కరీంనగర్ జిల్లాలో నేదునూరు పవర్ ప్రాజెక్టు ఉన్నది. అది 2100 మె.వా. గ్యాస్ ఆధారిత పవర్ ప్రాజెక్టు. దానికి శ్రీ కె.రోశయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శంకుస్థాపన చేయడం జరిగింది. కానీ, ఇప్పటికీ దానిపై ఎటువంటి చర్యలు

తీసుకోలేదు. ఇంతవరకూ దానికి గ్యాస్ అలాకేషన్ జరగలేదు. 2100మె.వా. ఉన్నట్లయితే ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్ట్ స్టేటస్ ఉండి ఉండేది. కానీ, మొదటి దశలో 700మె.వా. చేయడం ద్వారా ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్ట్ స్టేటస్‌ను కోల్పోవడం జరిగింది. కేంద్రప్రభుత్వంలోగల మంత్రులపై ఒత్తిడి తీసుకువచ్చి తప్పకుండా అటువంటి ప్రాజెక్టులను పూర్తి చేయవలసిన అవసరమున్నది. మనం రానున్న నాలుగైదు సంవత్సరాలలో తగిన చర్యలు తీసుకుని ప్రొడక్టివిటీని పెంచకపోయినట్లయితే రానున్న తరాలు మరింత ఇబ్బందిని ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు. కాబట్టి, ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం తక్షణమే దీర్ఘకాలిక చర్యలు తీసుకుని ముందుకు సాగవలసిందిగా కోరుతున్నాను.

ప్రభుత్వ ఉద్యోగాల విషయానికి వస్తే, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు వ్రాసిన 'మనసులో మాట' పుస్తకంలోని పేజి. నెం. 63,64,78లలో ప్రభుత్వోద్యోగాల గురించి స్పష్టంగా చెప్పడం జరిగింది. '' ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడం వృథా. ప్రభుత్వోద్యోగం అనేది పర్మనెంట్, సేఫ్ అనే భావన వారిని పనిచేయకుండా చేస్తుంది. ఉద్యోగస్తులకు జీతాలు, పెన్షన్లు మొదలైన వాటివల్ల ప్రభుత్వం అప్పుల్లో చిక్కుకుపోయే పరిస్థితికి దారితీస్తుంది. ఉద్యోగుల పెరుగుదలతో వారి సామర్థ్యం పెరగడం లేదు. రాష్ట్రంలో ఉద్యోగుల కొరత లేదు". 1994వ సంవత్సరంలో ఒక చట్టం తీసుకువచ్చారు. ఆ చట్టం ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, యూనివర్శిటీలు, స్థానికసంస్థలు నియామకాలు చేయకుండా నిలువరిస్తున్నది.

శ్రీ పోట్ల నాగేశ్వర రావు ః గవర్నర్‌గారి ప్రసంగంలోని 15వ పేజీ చదవమనండి సార్.

శ్రీ టి. భానుప్రసాదరావుః మా ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ గారి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, వివిధ ప్రభుత్వ శాఖలలో ఒక లక్ష పదహారు వేల ఉద్యోగాలను ఒకేఒక్క సంవత్సరంలో ఇచ్చిన చరిత్రను ప్రతిపక్షాలవారు ఎలా జీర్ణించుకోగలరు ?

(ట్రెజరీ బెంచెస్ వైపు నుండి హర్షధ్వానాలు)

శ్రీ పి. జె. చంద్రశేఖర రావుః తెలుగుదేశం వారు 1994లో చేసిన జీ.వో.ను మీ ప్రభుత్వం రద్దు చేసిందా? వాళ్ల చెప్పుల్లోనే మీరు కాళ్లు పెట్టి నడుస్తున్నారు.

శ్రీ టి. భానుప్రసాదరావుః చేస్తేనే కదా, ఈ రోజు మేము ఉద్యోగాలు ఇచ్చేది. కానీ, ఈ లక్షా పదహారు వేల ఉద్యోగాలను ఇస్తున్నామని ప్రభుత్వం ఊరికే అంటున్నది గానీ, ఇవ్వడం లేదని ప్రతిపక్షాలవారు ప్రచారం చేస్తున్నారు అధ్యక్షా. అందుకు సంబంధించిన వివరాలు చెబుతాను.

మ. 1.10

హోం శాఖలో 20, 122, ఎడ్యుకేషన్ శాఖలో 27, 379, రెవెన్యూ శాఖలో 8340, ఇంధన శాఖలో 12,244, ఆరోగ్య శాఖలో 10,306, పంచాయితీరాజ్ శాఖకు సంబంధించి 3,100, ఇంజనీరింగు శాఖకు సంబంధించి 3000, ఎక్సైజ్ శాఖకు సంబంధించి 2000, మిగిలిన ఇతర శాఖలకు సంబంధించి 29500 ఈ విధంగా మొత్తం 1,16,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. ఈ విధంగా జరుగుతుందని గతంలో ఎప్పుడైనా మీరు ఊహించారా, కలగన్నారా అని ప్రతిపక్ష సభ్యులను అడుగుతున్నాను. కనీసం ఊహించనైనా ఊహించలేదు. ఈ రాష్ట్రంలో శ్రీ కిరణ్ కుమార్‌రెడ్డిగారి నాయకత్వంలో ఉన్నటువంటి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఒక భద్రతా భావాన్ని, నమ్మకాన్ని, యువత అభివృద్ధి కోసం ప్రభుత్వం పాటు పడుతుందనే విశ్వాసాన్ని కలుగ చేస్తుందని సభాముఖంగా మనవి చేస్తున్నాను. విద్యకు సంబంధించి నాణ్యతను పెంచడానికి, విద్యా ప్రమాణాలను పెంచడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాలు మెరుగుపరచడానికి రూ. 1234 కోట్లు కేటాయించి 20,599 అదనపు తరగతి గదుల నిర్మాణానికి పర్మిషన్ యిచ్చింది. ప్రస్తుతం అవి నిర్మాణంలో ఉన్నాయి. విద్యా పరంగా వెనుకబడిన వర్గాలలో క్వాలిటీ ఎడ్యుకేషన్ ప్రమోట్ చేయడానికి రూ. 2211 కోట్లతో 737 ఆదర్శ పాఠశాలలను ఈ రాష్ట్రంలో యివ్వడం జరిగింది. బాలికా సంక్షేమానికై 355 బాలికా వసతి గృహాల నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. 27 లక్షలమంది విద్యార్థులకు ప్రతీ సంవత్సరం రూ. 3500 కోట్లు ఫీజు రీఎంబర్స్‌మెంటు చేయడం జరుగుతుంది. గత ఒక్క సంవత్సరంలోనే రూ. 5600 కోట్లు ఫీజు రీఎంబర్స్‌మెంట్‌కు సంబంధించి చెల్లించడం జరిగింది. వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం గత సంవత్సరం రూ. 2100 కోట్లు ఉంటే ఈ సంవత్సరం ఆ మొత్తాన్ని రూ. 3014 కోట్లకు పెంచడం జరిగింది. గిరిజన సంక్షేమం కోసం రూ. 1540 కోట్లు అంటే గత సంవత్సరం కంటే 26 శాతం ఎక్కువగా కేటాయించడం జరిగింది. పాఠశాల విద్య కోసం రూ. 15500 కోట్లు కేటాయించడం జరిగింది. సాంకేతిక విద్య కోసం గత సంవత్సరం కంటే 30 శాతం అధికంగా కేటాయించడం జరిగింది. యస్.సి., యస్.టి.ల సంక్షేమానికి సంబంధించి, ఏడు లక్షల ఎకరాలను యస్.సి., యస్.టి. విభాగాలకు సంబంధించిన వివిధ అభ్యర్థులకు పంపిణీ చేయడం జరిగింది. సాగునీటికి కేవలం ల్యాండు ఇవ్వడమే కాకుండా వారికి సాగునీటి వసతి కల్పించేందుకు గాను రూ.1838 కోట్లతో యస్.సి., యస్.టి.లకు చెందిన పది లక్షల ఎకరాలకు సంబంధించి ఈ రోజు "ఇందిర ప్రభ" ద్వారా సహాయం అందించడం జరిగింది. ఇంతకుముందు వారు చేసిన వాగ్దానాల గురించి, వారు వాటిపై ఎంతవరకు నిలబడ్డారు అనే విషయం గురించి చెప్పాలంటే చాలా ఉన్నాయి. రూ.50 హార్స్ పవర్ కరెంట్ అన్నారు. రూ.2 కిలో బియ్యం అన్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం అన్నారు. ఏ ఒక్క వాగ్దానాన్ని వారు నిలబెట్టుకోలేని పరిస్థితిలో గతంలో ఉండేవారు. మీరు గతంలో ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేదు. ఈరోజు మీరు మమ్మల్ని అంటున్నారు. మేము తొమ్మిది చెప్పి ఏడు ఇస్తేనే దానికి పెద్ద

గొడవ చేస్తున్నారు, కాని ఆ రోజు ఒక్క వాగ్దానాన్ని కూడా గత ప్రభుత్వం వారు నిలబెట్టుకోలేక పోయారు. "గొంతులో తడి లేకున్నా మంది దూప తీర్చడానికి ఆరాటపడే ప్రభుత్వమిది. ఎదుటోని కుట్రలు తెలిసికూడా పెదవి విరిచి దుఃఖాన్ని దిగమింగుకునే జీవి ఇది" 'త్యాగంలోను బలిదానంలోనూ వెనుకడుగు వేయని ప్రభుత్వం ఇది.' ఈ రోజు రాష్ట్రంలో ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో వ్యయప్రయాసలను ఎదుర్కొంటున్నప్పటికీ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల యొక్క, ముఖ్యంగా రైతాంగానికి, విద్యార్థులకు నిరుద్యోగులకు, కన్స్యూమర్స్‌కు ప్రతి ఒక్కరికీ ఒక విశ్వాసాన్ని కల్పించే దిశగా ఈ రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుంది. ఈ విధంగా బి.సి., యస్.సి., యస్.టి., మైనారిటీ, ఏ ఒక్కరినీ కూడా విస్మరించకుండా అన్ని వర్గాల ప్రజలను ముందుకు తీసుకు వెళ్లి వారిలో విశ్వాసాన్ని నింపే విధంగా ఈ ప్రభుత్వం తన విధానాలు రూపొందించింది. మరొకసారి గవర్నరు గారి ప్రసంగానికి ఈ సభ తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ, నాకీ అవకాశం ఇచ్చినటువంటి మీకు కూడా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః శ్రీ చెంగల్‌రాయుడు గారు బలపరుస్తూ మాట్లాడుతారు.

శ్రీ బి. చెంగల్ రాయుడు ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, మన గవర్నర్ గారు, పెద్దలు శ్రీ ఈ. ఎస్. ఎల్. నరసింహన్ గారి ప్రసంగాన్ని బలపరిచే కార్యక్రమంలో మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు మీకు ప్రత్యేకమైనధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రెండవది, ప్రతిపక్షానికి కూడా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే, ఎప్పుడో జరగవలసిన కార్యక్రమాన్ని కనీసం ఈరోజుకైనా జరగడానికి అవకాశం కల్పించినందుకు వారికి కూడా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మూడవది, ఈ ప్రభుత్వం తన దగ్గరున్న వజ్రాయుధాన్ని అంటే రూల్ 307,308లను ఉపయోగించుకోకుండా సామాన్య పద్దతిలో వారు చేసిన రచ్చలన్నింటిని ప్రక్కన పెట్టి గవర్నర్‌గారి ప్రసంగం సౌమ్యంగా జరిపినందుకు ముఖ్యమంత్రి శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి గారికి, వారి మంత్రి వర్గానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలుపుకుంటున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, ఒక్క విషయం చెప్పదలచు కున్నాను. వర్షం వచ్చేది, ప్రాణం పోయేది చెప్పగలిగిన ఈ రోజులలో కూడా హౌస్ జరిగేది మాత్రం చెప్పలేని పరిస్థితి ఉంది.

మిస్టర్ ఛైర్మన్ ః రోజూ 10 గంటలకే సభ మొదలవుతుంది కదా.

(నవ్వులు)

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, అవును. సభ 10 గంటలకు మొదలు కాగానే అప్పుడే వెళ్లిపోతున్నాం. ఈరోజు వర్షం వచ్చేది కనుక్కోగలుగుతున్నాం. ప్రాణం పోయేది కనుక్కోగలుగుతున్నాం. కాని హౌస్ జరిగేది మాత్రం చెప్పలేని పరిస్థితిలో ఉన్నాం. ప్రతిపక్షాల వారి దయాదాక్షిణ్యంపైననే ఈ హౌస్ జరుగుతుందనే విషయాన్ని నేను గుర్తుచేస్తున్నాను. ఇవన్నీ నిజాలు. ఇప్పటివరకు వచ్చిన ప్రభుత్వాలన్నీ ప్రజలకు మేలు చేయాలనే ప్రయత్నాలు చేశాయి. కాని, కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వంలో మేలు జరిగే దానికే ఎక్కువ ప్రయత్నాలు జరిగాయని గవర్నర్ గారి ప్రసంగంలో ప్రస్తావించిన విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రజల వద్దకు పాలన పథకాన్ని స్వర్గీయ శ్రీ ఎన్.టి. రామారావు గారు తీసుకువచ్చారు. జన్మభూమి పథకాన్ని శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు తీసుకువచ్చారు. ప్రజా పథం, రాజీవ్ పల్లె బాట, రాజీవ్ నగర బాట అనే పథకాలను స్వర్గీయ శ్రీ వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారు తీసుకురావడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో ఇన్ని ప్రోగ్రాంలు జరిగినా కూడా ఈరోజుకు కూడా చాలా మంది ముసలవాళ్లం ఉన్నాం. కాళ్లు లేని వాళ్లం, చేతులు లేని వాళ్లం అని చెప్పేసి సహాయం చేయమని ఈరోజుకు కూడా అర్జీలు ఇచ్చే పరిస్థితి ఉంది. దీనికోసమని సాచ్యురేషన్‌గా ప్రతి గ్రామంలోను ఫిజికల్లీ హ్యాండిక్యాప్డ్ అందరిని గుర్తించి వారికి సహాయం చేయాల్సిన బాధ్యత ఉంది. రచ్చబండ-1లో గ్రామీణ ప్రాంతాలలో పెడితే ప్రజలు వచ్చారు. రచ్చబండ -2 ప్రోగ్రాంను మండల కేంద్రాలలో పెడితే కూడా జనాలు విపరీతంగా వచ్చారు. శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి గారి నేతృత్వంలో, ఆయన చెప్పింది చేస్తారు, చేసేదే చెబుతారు అనే నమ్మకాన్ని ప్రజలలో కలిగించినందుకే రచ్చబండలో జనాలు విపరీతంగా లబ్ధి పొందారు. అన్ని రకాల కార్డులను వినియోగించుకుని దాదాపు యాభైలక్షలమంది ప్రజలు లబ్ధి పొందారని నేను తెలియజేసుకుంటున్నాను. మొదటిసారిగా రూపాయికి కిలో బియ్యం పథకం గురించి ఇంతకుముందు సభ్యులు శ్రీ టి. భానుప్రసాదరావు చెప్పారు. గతంలో స్వర్గీయ ఎన్.టి. రామారావు గారి బడ్జెట్‌లో రూ. 2800 కోట్లు ఉండగా, నాదెండ్ల భాస్కర రావు ఆర్థిక శాఖామంత్రిగా ఉన్న సమయంలో రూ.98 కోట్లను పౌర సరఫరా శాఖకు కేటాయించారనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈ రోజు రూ.3175కోట్లను కేవలం ఆహార ధాన్యాల కొరకు కేటాయించిన ఘనత శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వానికే దక్కుతుందని తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అంతా,ఇంతా ఆషామాషీ కాదు. ఆనాటి ప్రభుత్వం కన్నా బడ్జెట్‌లో ఎక్కువ నిధులను కేటాయించింది ప్రస్తుతం అధికారంలో ఉన్న ఈ ప్రభుత్వమేనని నేను మనవి చేస్తున్నాను.

మ.1.20

ఈ రోజు 3,175 కోట్ల రూపాయలు ఫుడ్ పర్పస్‌కి, ఫుడ్ గ్రెయిన్స్‌కి ముందుండి ఇచ్చి, ఆ ఘనతను సంపాదించింది కూడా కిరణ్‌కుమార్ రెడ్డిగారి ప్రభుత్వమే అని కూడా మీకు తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అంత, ఇంత ఆషామాషీ విషయం కాదు. ఆనాటి ప్రభుత్వం కన్నా ఎక్కువ నిధులను కేటాయించింది ఈ ప్రభుత్వమేనని మీకు తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా, ఈ సందర్భంగా ప్రభుత్వానికి కొన్ని సలహాలను కూడా ఇవ్వదలచుకున్నాను. హెల్త్‌కార్డులను కూడా ఇంట్రడ్యూస్ చేస్తే రేషన్‌కార్డుల సంఖ్య తగ్గిపోతుంది. ఒక్క హైదరాబాద్ నగరంలోనే 60 వేల మెట్రిక్ టన్నుల బియ్యం లిఫ్ట్ చేయడం లేదు. రేషన్‌కార్డులు కూడా హాస్పిటల్‌కో, బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసుకోవడానికో, లేకపోతే పాస్‌పోర్టు తీసుకోవడనికో ఉపయోగిస్తున్నారు. హెల్త్‌కార్డులు అందజేస్తే ప్రభుత్వం యొక్క ఖజానాకు గండి పడకుండా నిధులను మిగల బెట్టుకునే అవకాశం ఉందని నేను తెలియజేసుకుంటున్నాను.

రచ్చబండలో కొత్త కొత్త ప్రోగ్రామ్‌లు వచ్చాయి. కార్డులేని వారికి కార్డులు ఇచ్చారు. అయ్యా మా బిడ్డకు పెళ్ళయ్యింది కార్డు స్ప్లిట్ చేయమన్నా, కోడలు వచ్చింది కలపమన్నా ఆ ఏర్పాట్లను చేశారు. అలాగే కొడుకు, కోడలుకు ఒక కార్డు ఇచ్చారు. కొత్తగా పుట్టిన బిడ్డలను ఇంక్లూడ్ చేయించారు. పొరపాటున వయసు తక్కువ పడితే ఎక్కువ వయసును కలపమంటే కలిపారు. సివిల్ సప్లైస్‌కు సంబంధించిన అన్ని కార్డులకు రచ్చబండ పరిష్కారమనే నమ్మకాన్ని ప్రజలకు కలిగించారు. ఈరోజు ఒక్కొక్క మనిషి మీద రాష్ట్ర ప్రభుత్వం గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ యావరేజ్‌గా ఇస్తున్న సబ్సిడీ 775 రూపాయలు. అది బియ్యానికి, గ్యాస్‌కు, కరెంట్‌కు ఇస్తున్నారు. ఆనాడు 2009 ఎలక్షన్స్‌లో చంద్రబాబునాయుడుగారు 'ఆల్ ఫ్రీ' అని చెప్పారు. అలాగే నగదు బదిలీ అన్నారు. మూటలు మూటలుగా ఎటిఎం కార్డులు ఇప్పుడే ఇస్తామని చెప్పి ప్రింట్ చేసి కార్డులు కూడా ఇచ్చేశారు. కానీ ఆ స్థాయికి ఈ ప్రభుత్వం పోకుండా కచ్చితంగా చేయగలిగిందే చెప్పి, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి ఒక్క వ్యక్తి మీద బిపిఎల్ కుటుంబానికి 775 రూపాయల సబ్సిడీ ఇస్తున్నటువంటి ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి, కిరణ్‌కుమార్ రెడ్డిగారికి దక్కుతుందని తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, క్రాప్ లోన్స్ విషయానికి వస్తే ఇంతకు ముందు ఎగ్గొట్టిన వాళ్ళకి అది గిఫ్ట్‌గాను, సక్రమంగా కట్టుకునే వారికి అది షిఫ్టింగ్‌గా ఉండేది. ఈనాడు కిరణ్‌కుమార్ రెడ్డిగారు ఇస్తున్నటువంటి ప్రోత్సాహం లిఫ్టింగ్. లక్ష రూపాయలలోపు ఉన్నటువంటి లోన్‌కు వడ్డీలేదు. మూడు లక్షల రూపాయల

వరకు పావలా వడ్డీ వర్తిస్తుంది. రైతు తాను తీసుకున్నటువంటి ఆసలుకు నూటికి నూరు పాళ్ళు ఎగ్గొట్టిన వారికి షిఫ్టింగ్ జరిగింది. లాస్ట్ టైం గిఫ్ట్ కూడా ఇవ్వడం జరిగింది. ఈనాడు వడ్డీ తీసేసిన తర్వాత రైతులంతా ఎంత ఆనందంగా ఉన్నారో వారిని సంప్రదిస్తే తెలుస్తుంది. మొన్నటి వరకు పావలా వడ్డీ. ఈనాడు వడ్డీలేని రుణమనేది కిరణ్‌కుమార్ రెడ్డిగారు కనిబెట్టిన నూతన పథకం. ఈ రోజు 37 వేల కోట్ల రూపాయలు రైతులు అప్పు తీసుకున్నారు. అందులో ఎనభై శాతం మంది రైతులు లక్ష రూపాయలలోపు, పదిహేను శాతం మంది రైతులు మూడు లక్షల లోపు, ఐదు శాతం మంది రైతులు ఐదు లక్షల లోపు రుణాలు తీసుకున్నవారు ఉన్నారు. వడ్డీ లేని రుణం, పావలా వడ్డీ రుణం 95 శాతం మంది రైతులకు ఉపయోగపడ్తుందంటే ఆ ఘనత ఈ ప్రభుత్వానికి, ముఖ్యంగా కిరణ్‌కుమార్ రెడ్డిగారికి దక్కుతుందనే విషయాన్ని తెలియజేసుకుంటున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, పియంజిఎస్‌వై మంత్రిగారు ఇక్కడే ఉన్నారు. బాగా కష్టపడుతున్నారు చాలా సంతోషం. ఈ పథకానికి పుణ్యం జరిగినా, పాపం జరిగినా అది తెలుగుదేశానికే దక్కుతుంది. 2000, 2001 సంవత్సరంలో ఆనాడు పోచారం శ్రీనివాస్‌రెడ్డిగారు మంత్రిగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అప్రోచ్‌లేని గ్రామాలే లేవని ఆనాడు నివేదిక ఇచ్చినందువల్ల ఈ రోజు వచ్చినటువంటి మంత్రి కష్టపడాల్సి వస్తోంది. ఎంత దురదృష్టమంటే మనం నూటికి నూరుపాళ్ళు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిన నిధులతో దాదాపు 19600 కిలోమీటర్లు వరకే రోడ్లు వేసుకోగలుగుతున్నాము. ఇంకా 7400 కిలోమీటర్ల రోడ్లు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కారణమేమంటే అప్పుడు 'ఫుడ్ ఫర్ వర్క్' పేరుతో రోడ్లు వేశారు. ఆ ప్రక్క, ఈ ప్రక్క మట్టి రోడ్లు పోసి మాకన్నీ అప్రోచ్ రోడ్లు ఉన్నాయని పెగ్గికి పోయి ఈ రాష్ట్రానికి రావాల్సిన ప్రతి ఒక్క పైసాను రానీయకుండా చేశారు. నా రాష్ట్రంలో భిక్షగాళ్ళు లేరని చెప్పి ఆ రోడ్డున బిల్‌క్లింటన్ పోతుంటే భిక్షగాళ్ళని ఎత్తుకెళ్ళి పక్కన పెట్టిన ఘనత కూడా వాళ్ళదే. ఇవన్నీ చెప్పుకుంటూ పోతుంటే ఒకటి కాదు.

పియంజిఎస్‌వై కింద మనం ఇంతవరకు తెచ్చుకున్న నిధులు హెచ్చుగా ఉన్నప్పటికీ కూడా వచ్చిన ప్రతి ఒక్క నూరు రూపాయలలో కూడా పదిహేను రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి ట్యాక్స్ రూపంలో వచ్చింది. మళ్ళీ 7400 కిలోమీటర్ల బి.టి రోడ్డు వేసేదానికి ప్రభుత్వం తప్పనిసరిగా పెద్ద చర్యలు తీసుకుంటేగానీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి గ్రాంట్ రాదని చెప్పి దానిమీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. ఈనాడు గ్రామాలలో కూడా పియంజిఎస్‌వై కింద 500 మీటర్ల పొడుగు, 500 పాప్యులేషన్ ఉన్న గ్రామాలను క్లస్టర్‌గా తీసుకొని ప్లాన్ తయారుచేయమన్నారు. 500 పాప్యులేషన్ లేనపుడు చుట్టుపక్కల 500 పాప్యులేషన్ ఉన్న గ్రామాలను క్లస్టర్‌గా తీసుకొని తారు రోడ్డు

వేయమన్నారు. మొదటికే లేదు. మిగతా గ్రామాలకు ఏం వస్తాయి. పియంజిఎస్‌వై పెట్టినపుడు పదిహేను మీటర్ల వరకు బ్రిడ్జి అలౌ చేశారు. తరువాత 25 మీటర్లు, ఇప్పుడు 50 మీటర్ల వరకు వచ్చింది. మన రాష్ట్రంలో పంచాయితీరాజ్ కింద 400 మీటర్ల బ్రిడ్జిలు కావలసినవి దాదాపు 25 వరకు ఉన్నాయి. దానిని కూడా సాధించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యంగా పంచాయతీరాజ్ మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలో రోడ్డు వసతులు వస్తేనే గ్రామాలు ముందుకు పోతాయి. పంట పండించిన కార్మికులకు పనులు కావడం లేదు. కూలి కోత కన్నా మోత ఎక్కువవుతోంది కాబట్టి రోడ్లను డెవలప్ చేయాల్సిన అవసరం ఉంది.

ఇకపోతే ఎన్.ఆర్.జి.ఎస్ పథకం ప్రభుత్వం ముద్దులబిడ్డ. ఈ పథకం ద్వారా దాదాపు 18000 కోట్ల రూపాయలు మన రాష్ట్రంలో ఖర్చు పెట్టి ....

(సభ్యులు శ్రీ ఎ.నర్సిరెడ్డి, శ్రీ బోడకుండి వెంకటేశ్వర్లు, శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ తదితరుల నుండి అంతరాయం)

శ్రీ బి.చెంగల్‌రాయుడు : నేను ఏది మాట్లాడినా డాక్యుమెంట్ ఎవిడెన్స్ ఇవ్వగలుగుతాను. దానిలో ఏమీ అనుమానం లేదు. పొరపాటున గోరంత తప్పు దొర్లి ఉన్నా నా పదవికి రాజీనామా చేసి వెళ్ళిపోతాను.

శ్రీ ఎ.నర్సిరెడ్డి : అంత అవసరం లేదు.

శ్రీ బి.చెంగల్‌రాయుడు : మీరు చేసిన పనులకు మేము తలకాయ దించుకోవాల్సి వస్తోంది. ఈ రాష్ట్రం ముందుకు పోవాల్సింది దిగజారి పోతోంది. ప్లానింగ్‌లో లోపం ఉందని మీకు తెలియజేసుకుంటున్నాను. 2011-12లో 3375 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానిదే. గ్రామీణ ప్రాంతాలలో ఎస్.సి, ఎస్.టి లొకాలిటీలో ఒక్కొక్క మండలంలో మూడు గ్రామాల లెక్కన సిమెంట్ రోడ్లు వేయడానికి రూ. 737 కోట్లు అలాట్ చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుంది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

మేము దేనిని కబళించలేదు. పర్మినెంట్ స్ట్రక్చర్ రూపంలో మేము పోతున్నామని మీకు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఒక సలహా ఇవ్వదలచుకున్నాను. ఎస్.సి, ఎస్.టి లొకాలిటీలో రెండున్నర మీటర్ల వెడల్పుతో, నాలుగు అంగుళాల హైట్‌తో రోడ్లు వేయడానికి ప్రయత్నాలు

జరుగుతున్నాయి. కానీ నాలుగు మీటర్ల వెడల్పుతో, ఏడు అంగుళాల హైట్‌తో సిమెంట్ రోడ్డు వేస్తేనే దానికి గట్టిదనం, పట్టుదనం ఉంటుందనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

మ. 1.30

అధ్యక్షా, సుమారు 10 లక్షల కుటుంబాలకు వర్తించే విధంగా ఇందిరాజలప్రభ పథకం క్రింద బోర్లు వేసి, 10 లక్షల ఎకరాలకు నీరు పారే విధంగా జంగల్ క్లియరెన్స్, అప్రూవల్, లెవెలింగ్, చెట్లు నాటడం, మూడు సంవత్సరాల వరకూ చెట్లను మెయిన్‌టైన్ చేయడం, డ్రిప్ ఇరిగేషన్ ఇవ్వడం మొదలైన కార్యక్రమాలన్నీ ఈ ప్రభుత్వమే చేస్తున్నదని మీకు తెలియజేస్తున్నాను. ఇందులో ఏవిధమైన అనుమానమూ లేదు.

అధ్యక్షా, పవర్ సెక్టార్ గురించి మా మిత్రులు చెప్పారు. ఇంటెల్ కెపాసిటీ 16,006 మెగావాట్లు ఉన్నది. 10,000 మెగావాట్లు ప్రొడక్షన్ వస్తున్నది. మిగిలిన ఆరు వేల మెగావాట్లు నీటికి సంబంధించి, అది కూడా వర్షాలు పడి, నీరు రావడం వలన హైడెల్ విద్యుదుత్పత్తి వస్తుంది. ఈ రోజు 30 వేల అగ్రికల్చరల్ సర్వీసులకు పవర్ కనెక్షన్ ఫ్రీగా ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదే. ఇంకా ఒకటి పెచ్చుగానే ఇచ్చాము.

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ : కేవలం రెండే గంటలు...

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, ఈమధ్యనే జరిగిన కార్యకర్తల సమావేశంలో ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెడితే, ఉదయాన్నే 4.00 గంటల నుంచి 11.00 గంటల వరకూ ఒక షిఫ్టు, 11.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకూ రెండవ షిఫ్టు పట్టపగలు రైతులకు కరెంటు ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

SRI B. CHANGAL RAYUDU: Sir, This is the documentary evidence for Power Production and Consumption.

(స్టేట్‌మెంట్‌ను సభలో చూపించారు.)

తీగల మీద గుడ్డలు ఆరేసుకోమని చెప్పిన ఘనత మనదే కదా... మనం కాదు కదా...

(అంతరాయం)

అధ్యక్షా, బొగ్గును ఉత్పత్తి చేయలేని పరిస్థితి వస్తే, ఇతర రాష్ట్రాల నుంచి అయినా బొగ్గును తెచ్చుకోవలసిన అవసరం ఉంది. గ్యాస్‌ను కూడా ఇంపోర్ట్ చేయవలసిన అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. పవర్‌కు సంబంధించి ఛత్తీస్‌ఘడ్‌లో మూడు రూపాయలకు పవర్ దొరుకుతోంది, కానీ అక్కడ నుండి మన రాష్ట్రానికి తెచ్చుకోవడానికి లైన్ లేదు. కేవలం రామగుండం నుంచి, విశాఖపట్టణం నుంచి మాత్రమే మనకు పవర్ రావాలి. వేరే ఛాన్సే లేదు. కాబట్టి తప్పనిసరిగా ఈ 1100 మెగావాట్లు కూడా సదరన్ స్టేట్స్ అన్నింటికీ ఆ లైన్ ఉపయోగపడాలి. ట్రాన్స్ మిషన్‌లో లాసెస్ ప్రక్కన పెట్టినప్పటికీ కూడా పవర్ అక్కడ ఫ్రీగా దొరికినా మన రాష్ట్రానికి సంబంధించి తగిన ఎలక్ట్రిక్ లైన్స్ లేకపోవడం వలన మనం పవర్‌ను తెచ్చుకోలేకపోతున్నాము. దీనికి భారత ప్రభుత్వం ఎంత వేగంగా పూర్తి చేయాలన్నా కనీసం రెండు సంవత్సరాలు పడుతుంది. దీనికి సంబంధించి మన పార్లమెంట్ సభ్యులంతా ఆ లైన్లను మన రాష్ట్రానికి త్వరితంగా తీసుకువచ్చి, ఆ పనులను వేగంగా పూర్తి చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, 12వ ప్రణాళిక ఏప్రియల్ నుంచి ప్రారంభమవుతున్నది. ఎంత దూరదృష్టితో ఈ ప్రభుత్వం పనిచేస్తోందో ఈ ఒక్క మాట చాలు. 5,259 మెగావాట్లు పవర్ ఉత్పత్తి చేయాలని చెప్పి ప్లాన్‌లో అప్రూవల్ పొందిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. సోలార్ ఎనర్జీ ద్వారా 332.5 మెగావాట్లు పొందేవిధంగా 12వ ప్లాన్‌లో అప్రూవల్ పొందినటువంటి ఘనత కూడా ఈ ప్రభుత్వానికే చెందుతుంది. అంతేకాకుండా సోలార్ ఎనర్జీలో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ఎక్కువవుతున్నది. రైతులకు సర్వీసులు ఇవ్వాలంటే, వంద శాతం సబ్సిడీతో మోటార్, సోలార్ సిస్టమ్‌ను వారికి సమకూర్చినట్లయితే, పవర్ కన్జమ్షన్ తగ్గుతుందని చెప్పి నేను ప్రభుత్వానికి సలహా ఇస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మీ జిల్లాలో ఉందా...

శ్రీ బి. చంగల్ రాయుడు : ఇప్పుడిప్పుడే వస్తున్నాయి. ఇప్పుడే మా మిత్రులు చెప్పినట్లు సుమారు 1,16,000 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతున్నది. (ప్రధాన ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ) Not private. Out sourcing, ముద్దు బిడ్డ చంద్రబాబు నాయుడు అన్నారు. అవుట్ సోర్సింగ్, hire and fire. తెచ్చుకో, కాల్చేయ్. ఈ మాదిరి మీరు తెచ్చుకుని, క్రెడిబులిటీని పోగొట్టుకున్న ఘనత మీది. ఈ రోజు అవుట్ సోర్సింగ్ ఒకటి, టెంపరరీ ఒకటి, కాంట్రాక్ట్ ఒకటి, ఇవన్నీ క్రొత్త క్రొత్త పదాలన్నీ కనిపెట్టి...

శ్రీ బాలసాని లక్ష్మీ నారాయణ : తమిళనాడులో కూడా ఇస్తున్నారు...

శ్రీ బి. చంగల్ రాయుడు ః రూ.400లు ఇచ్చి, టీచర్ ఉద్యోగం చేయించుకున్న ఘనత మీది. రెండు సంవత్సరాలు చేయించుకున్నారు. ప్రక్కనే ఉన్నటువంటి యూనియన్ లీడర్లను కానీ, చుక్కా రామయ్య గారిని గానీ అడగండి. రూ.400లు చేతిలో పెట్టి, 8 గంటలు చదువు చెప్పించుకున్న ఘనత మీది. అవుట్ సోర్సింగ్ ...

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ ః అవుట్‌సోర్సింగ్‌ను రద్దు చేయమనండి...

శ్రీ బి. చంగల్ రాయుడు ః మీరు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి...

(అంతరాయం)

MR. CHAIRMAN: Changal Rayudu Garu. Please address the chair.

శ్రీ బి. చంగల్ రాయుడు ః రాజేంద్ర ప్రసాద్ గారు చెప్పుల్లో కాళ్ళు అందరూ పెట్టుకుంటారు, నెత్తికి పెట్టుకోరు, అది గుర్తు పెట్టుకోండి. అధ్యక్షా, ఈ సందర్భంగా నేను ఒకటి గుర్తు చేయదలచుకున్నాను. రాష్ట్ర బడ్జెట్‌లో 22 శాతం ఉద్యోగస్తుల జీతాలకు, ఐదు శాతం వారి పెన్షన్లకు సరిపోతోంది. ఈ 1,16,000 మంది కూడా వస్తే, 8 శాతం జీతాలు పెరిగే అవకాశం ఉంది. natural source ద్వారా ఉద్యోగస్తుల జీతాలు పెరిగిన దానికి ప్రపోర్షనేట్‌గా పెంచుకోవలసినటువంటి అవసరం ఉందని తెలియజేస్తున్నాను. అది కూడా వాళ్ళకు పెన్షన్లు లేని పరిస్థితి తీసుకువచ్చారు కాబట్టి, ఈ విధంగా వారికి మేలు జరుగుతుంది.

అధ్యక్షా, గిరిజనులకు సంబంధించి ఇక్కడ తమరు కానీ, శాసనసభలో స్పీకర్ గారు కానీ, ప్రయత్నం చేస్తున్నారు. 41 మినీ గురుకుల పాఠశాలలు ఉన్నాయి. అందులో పనిచేస్తున్న ట్రైబల్స్‌కు కేవలం రూ.4,000 మాత్రమే ఇస్తున్నారు. 9 ఐ.టి.డి.ఏ.లు ఉన్నాయి. అందులో 8 ఐటిడిఏలను ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూపుగా తీసుకున్నారు. ప్లెయిన్ ఏరియాలో ఉన్నటువంటి నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు, కడప జిల్లాలో వాటిని ప్రిమిటివ్‌గా తీసుకోలేదు. బ్యాంక్‌తో టైఅప్ చేసుకుని చేసే ఏ ప్రోగ్రాము కూడా ట్రైబల్స్‌కు లోన్ ఇవ్వడం లేదని తెలియచేస్తున్నాను. నూరు శాతం గ్రాంట్ రూపంలో పథకాలను తీసుకురావలసిన అవసరమున్నది. తేనె గానీ, పుట్టగొడుగులు వంటి కార్యక్రమాలు చాలా ఉన్నాయి. డ్రైవింగ్ లైసెన్స్‌కు సంబంధించి మంచి సామర్థ్యం ఉన్న వారికి పదవ తరగతి సర్టిఫికేట్ ఉండడంలేదు. పదవ తరగతి పాసయితేనే డ్రైవింగ్ లైసెన్స్ ఇస్తామని అంటున్నారు. ట్రైబల్స్ వరకూ ఎగ్జమ్షన్ ఇచ్చి అయిదవ తరగతి వరకూ పెట్టగలిగితే అందరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. బోర్‌వెల్స్ మోటార్లు రూ.60వేలకే పెట్టారు. బోర్‌వెల్ మరియు మోటారు కలిపి లక్షా ఇరవై వేలు అవుతోంది కాబట్టి,

దానిని పెంచవలసిన అవసరమున్నది. కరెంటు ఛార్జీలను ముప్పైవేలకు పెట్టారు. దానిని నూరుశాతం పెంచవలసిన అవసరమున్నది. ట్రైబల్స్‌పై ఎక్కువ శ్రద్ధ చూపకపోతే రూపాంతరం చెందే అవకాశం ఏర్పడుతుందని నేను మనవి చేస్తున్నాను. సౌమ్యులు, ఏమీ తెలియని అమాయకులపై దయా వర్షం కురిపించవలసిన అవసరమున్నదని తెలియచేస్తున్నాను. మిల్క్ మిషన్ అనే కొత్త ప్రాజెక్టుకు సంబంధించి పాల ఉత్పత్తిలో భారతదేశంలో మన రాష్ట్రం రెండవ స్థానంలో ఉన్నది. 6203కోట్ల రూపాయలు కేటాయించి ప్రథమ స్థానంలోకి తీసుకురావడానికి పెద్ద ప్రయత్నం జరిగింది. ఈ మిల్క్ మిషన్ సక్సెస్ అయితే పాడి పరిశ్రమను ముందుకు తీసుకువెళ్లగలిగితే, ఆంధ్ర రాష్ట్రం అన్నపూర్ణే కాదు, పాలను కూడా సరఫరా చేయడంలో ముందంజంలో ఉంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు. మన సహచర సభ్యులు శ్రీ మస్కతి గారి డయరీ ఫాంను నేను ఇటీవల చూడడం జరిగింది. ఎంతో బాగుంది. వర్మి కంపోస్టును కేజి ఒక రూపాయి చొప్పున ఇస్తున్నారు. బయట బ్రాండెడ్ వర్మికంపోస్టు ఒక కేజి అయిదు రూపాయలకు అమ్ముతారు. కాబట్టి, మస్కతి గారిని ఆదర్శంగా తీసుకుని పాలను ఉత్పత్తిని అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మనవి చేస్తున్నాను. ఆయన వద్ద 15వందల పశువులు ఉన్నా, రెండు లక్షల లీటర్లు ప్రొక్యూర్ చేసి పాలను సామాన్యుడికి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతున్నది.

*మ.1.40*

అదే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేయాలని చెప్పి నేను ప్రభుత్వానికి సలహా ఇస్తున్నాను. గవర్నమెంటు ప్రెస్టేజియస్‌గా తీసుకున్న మీ-సేవా కార్యక్రమాలు సులభంగా, పారదర్శకంగా, వేగంగా ఇన్ బిట్వీన్ టు మిడిల్‌మెన్ లేకుండా, లంచాలు లేకుండా క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికెట్లు అన్నీ కూడా 15 నిమిషాల్లో ఇవ్వాలి లేకపోతే కట్టిన రుసుముకు రెట్టింపు తిరిగి చెల్లించే చట్టాన్ని తీసుకువస్తామని ముఖ్యమంత్రి గారు చిత్తూరు జిల్లాలో చెప్పినప్పుడు ఎంతో ఆనందం అయింది. క్యాస్ట్ సర్టిఫికెట్ కోసం తహసీల్దారు ఆఫీసు చుట్టూ గంటల తరబడి, రోజుల తరబడి తిరగాల్సినటువంటి పరిస్థితుల్లో ఈ మీ-సేవ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వానికి ఆయువుపట్టులా తయారయిందని తెలియచేస్తున్నాను. యానిమల్ హజ్బెండ్రీ సెక్టార్లో ఈ రాష్ట్ర ప్రభుత్వం మీట్ లోనూ, ఎగ్స్ లోనూ ప్రథమ స్థానంలో, ఫిషరీస్‌లోనూ, మిల్క్ లోనూ రెండవ స్థానంలో ఉంది. అదే విధంగా గుజరాత్ తరువాత తొమ్మిది కోస్టల్ జిల్లాలు కలిగిన పెద్ద రాష్ట్రం మనది కాబట్టి ఫిషరీల మీద ఎంతో కాన్‌సంట్రేట్ చేయాలి. అగ్రికల్చర్ యూనివర్సిటీ నుంచి హార్టీకల్చర్ యూనివర్సిటీ వచ్చింది. దానికి సంబంధించి పోస్టులను అక్కడ పి.జి చదువుకున్నవారికి రిక్రూట్‌మెంటులో స్పెషల్ ప్రయారిటీ ఇవ్వవలసిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వానికి మీ ద్వారా సలహా ఇస్తున్నాను. ఏ స్కీముకైనా లక్షల వేల కోట్లు అవుతున్నాయి. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చూస్తుంది. అదే కాకుండా రూ.500 కోట్లకు పైచిలుకు ఉన్న ప్రతి స్కీముకు ఒక కమిటీని వేసి దానికి ప్రాపర్

సూపర్‌వైజేషన్ జరిగితే మంచి రిజల్ట్స్ వస్తుందని మీ ద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. ఏదిఏమయినప్పటికీ గవర్నరు గారిచ్చినటువంటి ప్రసంగానికి, భానుప్రసాద్ గారు ప్రతిపాదించిన ప్రతిపాదనలను నేను నూటికి నూరుపాళ్లు బలపరుస్తున్నాను. ఈ అవకాశాన్ని కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR CHARIMAN: We will continue the discussion tomorrow.

Now, the House is adjourned to meet again tomorrow at 10.00 a.m.

(Then the House adjourned at 1.44 p.m. to meet again tomorrow i.e. Thursday the 23rd February, 2012).